విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

బుధవారం 08 అక్టోబరు 2025 8 పేజీలు

దసరా ఉత్సవాలు విజయవంతం

ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన కలెక్టర్ లక్ష్మీశ

వివిధశాఖ అధికారులకు ప్రశంసాపత్రాల అందజేత

విశాలాంధ్ర-విజయవాడ: దసరా ఉత్సవాలను నిర్విఘ్నంగా నిర్వహించడానికి కారకులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంపై అన్ని శాఖల అధికారులతో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ లక్ష్మీశ , నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, వియంసి కమిషనర్ ధ్యానచంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ తొక్కిసలాటలు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడంలో సఫలమయ్యామని చెప్పారు. ఈసారి దసరా 11 రోజులు నిర్వహించామని, భక్తులు గత సంవత్సరం కంటే అధికంగా, 16.5 లక్షలు వచ్చారని, అయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి సమన్వయంతో దర్శన ఏర్పాట్లు చేసామని చెప్పారు. గత సంవత్సరం దసరా అనుభవాలతో నగర పోలీస్ కమిషనర్ ఒక పుస్తకం రూపొందించారని, ఇప్పుడు అన్ని శాఖల అభిప్రాయాలతో ఒక పుస్తకాన్ని రూపొందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో దసరా నిర్వహణకు ఈ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఫీడ్ బ్యాక్ ను లిఖితపూర్వకంగా తెలపవచ్చన్నారు. విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం దసరా ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయడం తన 27 సంవత్సరాల మిగతా 2 లో ...

బ్యాంకులు నూతన ఆలోచనలు

ప్రోత్సహించాలి

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాలో మారుతున్న కాలానికి తగ్గట్టు కొత్త ఆలోచనలతో వ్యాపారాలు చేయాలనుకునేవారికి బ్యాంకులు రుణాలు అందించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆదేశించారు. స్వయం సహాయక మిగతా 2 లో ...

నేడు జిల్లాలో పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ పర్యటన

కలెక్టర్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ సంస్థల వార్షిక నివేదికలపై సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ నాయకత్వంలో శాసనసభ నుండి ఏడుగురు సభ్యులు, శాసన మండలి నుండి ముగ్గురు సభ్యులుగా గల కమిటీ ఈ నెల 8వ తేదీ బుధవారం ఎన్టీఆర్ జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.జిల్లా పరిధిలో వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు మరియు పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ సంస్థల వార్షిక నివేదికలు, కార్యకలాపాలను ఈ కమిటీ సమీక్షించనుందన్నారు. కమిటీ 8వ తేదీ బుధవారం ఉదయం 11.00 గంటలకు మిగతా 2 లో ...

తురకపాలెంలో పరిస్థితులు నియంత్రణకు

స్థానికులు భాగస్వామ్యం కావాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తురకపాలెంలో అనారోగ్య పరిస్థితులు నియంత్రణకు స్థానికులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. తురకపాలెంలో కలెక్టర్ మంగళవారం పర్యటించారు. గ్రామస్తులతో రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొన్నారు. తురకపాలెం ఆరోగ్య స్థితి గతుల పట్ల ప్రతీ రోజూ పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. తురకపాలెం ఆరోగ్య సంరక్షణకు నిలయం కావాలని, అనారోగ్య పరిస్థితులు నియంత్రణకు స్థానికులు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజలు తమ ఆరోగ్య స్థితి గతుల సమాచారం పక్కాగా అందించాలని సూచించారు. అనారోగ్య పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని చెప్పారు. అనారోగ్యం గురించి వెంటనే సమాచారం అందించడం వలన తక్షణం వైద్యం అందుతుందని చెప్పారు. అనారోగ్య పరిస్థితుల్లో మొదటగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళుతున్నారని, చివరి పరిస్థితుల్లో ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో చేరటం జరుగుతోందని గమనించడం జరిగిందన్నారు. ప్రతీ ఒకరిని కాపాడటమే ధ్యేయంగా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందన్నారు. ఇక ముందు ఒక్క మరణం కూడా సంభవించరాదని ఇందుకు సహకరించాలన్నారు. అభివృద్ధి పనులకు, వేడుకలకు తురకపాలెం నిలయం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు అందేటట్లు చర్యలు తీసుకుంటామని చెప్పారు. స్థానికులు డి.సూర్యప్రకాశ రావు, దాసు, కుమ్మరయ్య, షేక్ వలి, నాగు, ఎం. నాగేశ్వర రావు, కోటేశ్వర రావు, భీమ్ రావు తదితరులు మాట్లాడుతూ క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందిని పెంచాలని, అన్ని మందులు అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో ఉపయోగించిన బోరును మరమ్మతులు చేసి, నీటి పథకాన్ని జెండా చెట్టు దగ్గర ఏర్పాటు చేయాలని కోరారు. వైద్య సిబ్బంది బాగా పని చేశారని, కారణాలు త్వరగా విశ్లేషించాలన్నారు. కాళ్ల మీద చీము గడ్డలు మహిళలకు ఎక్కువగా వస్తుందని, చనిపోయిన వారిలో ఇదే పరిస్థితి ఉందన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు, వైద్యం చేయించుకుని ఆర్థికంగా వెనుకబాటుకు గురైన వారికి నష్టపరిహారం అందుటకు కృషి చేయాలని కోరారు. కొన్ని కుటుంబాలకు రక్త పరీక్షల ఫలితాలు ఇంకా ఇవ్వలేదని తెలిపారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. తాగు నీటి సమస్యగానే మిగతా 2 లో ...

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డీకె.బాలాజీ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ జిల్లా అధికారి జి. రమేష్, మెప్మా పిడి సాయిబాబు తదితరులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

కృష్ణాజిల్లా పోలీస్ కార్యాలయంలో ...

వాల్మీకి జయంతి వేడుకలను పురస్కరించుకొని

జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలైన మహర్షుల్లో ఒకరని, ఆయన రచించిన ఆదికావ్యం శ్రీమద్రామాయణం మన సంస్కృతిలో ధర్మం, న్యాయం, కర్తవ్య నిబద్ధత వంటి విలువలకు మార్గదర్శక గ్రంథమని, యుగాలు మిగతా 2 లో ...

భద్రతా ప్రమాణాల మెరుగునకు చర్యలు

పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి సారించాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

దసరా ఉత్సవాలు విజయవంతం

ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న అతిపెద్ద సవాలు అని చెప్పారు..ఎవరైనా నేరస్తులు వస్తున్నారా అనేది తెలుసుకోవడానికి 1,44,000 మంది ఫోటోలతో ఎఫ్ఆర్ఎస్ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల క్యూలైన్లు, పాసుల విషయంలో గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. రూ. 500, టికెట్లను తీసివేయటం సత్ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. పారిశుద్ధ్య సిబ్బంది, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది కూడా అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. వీఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రోజులో మూడుసార్లు సాధారణ భక్తుడిగా క్యూలైన్లో వెళ్లి దర్శనం చేసుకున్నారని, పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని లోపాలు ఏవైనా ఉంటే వెంటనే సరిదిద్దు ఎందుకు వీలుగా ఒక కలెక్టర్ ఇన్నిసార్లు క్యూ లైన్ లో వెళ్లడం ఇదే మొదటిసారని చెప్పారు. డీసీపీ సరిత మాట్లాడుతూ ప్రణాళిక, సన్నద్ధత, అమలు మూడూ సక్రమంగా జరగటం వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. అన్ని శాఖల మధ్య చక్కటి సమన్వయం ఉండడానికి కలెక్టర్, సిపి, వియంసి కమిషనర్లు చేసిన కృషే కారణమన్నారు.దసరా మహోత్సవాలు విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులకు కలెక్టర్, పోలీస్ కమిషనర్, వీఎంసి కమిషనర్ ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కె.చైతన్య, కే.మాధురి, కే.బాలకృష్ణ, డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహ, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకులు నూతన ఆలోచనలు

ప్రోత్సహించాలి

సంఘాలలోని మహిళలకు శిక్షణతో పాటు రుణాలు మంజూరు చేస్తే అద్భుతాలు సృష్టించగలరన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ బ్యాంక్ స్కీమ్ జిల్లా స్థాయి త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అరవింద బాబు, జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావులు పాల్గొన్నారు. బ్యాంకులు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా అందించే సబ్సిడీలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నెలకు రెండు సార్లు రుణ మేళాలు చేపట్టి రుణ వితరణ చేయాలన్నారు. కౌలు రైతులకు సైతం రుణాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం కేవీఎస్ రామ్ ప్రసాద్, కన్వీనర్ టి.మాధురి, నాబార్డ్ డీడీఎం శరత్, ఇతర బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు, ఉద్యాన శాఖ అధికారి టి.వెంకట్రావు, జిల్లా పరిశ్రమల శాఖ తరఫున నవీన్, డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీ రాణి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి వి.నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తురకపాలెంలో పరిస్థితులు నియంత్రణకు స్థానికులు భాగస్వామ్యం కావాలి

అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ గ్రామ సభలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయ లక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి నాగ సాయి కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలి

ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. తురకపాలెంను సందర్శించిన కలెక్టర్ రైతు సేవా కేంద్రంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. పారిశుధ్యం, తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మురుగు నీరు ఎక్కడా నిలువ ఉండరాదని చెప్పారు. గ్రామంలో తలెత్తే ఎటువంటి పరిస్థితులనైనా సక్రమంగా రిపోర్ట్ చేయాలని స్పష్టం చేశారు. ఎటువంటి అలసత్వం వహించినా సహించేది లేదని హెచ్చరించారు.

నేడు జిల్లాలో పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ పర్యటన

కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమావేశంలో విజయవాడ ప్రాంతం పరిధిలో టూరిజం, ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏపీ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఏపీ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఏపీ కోఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్, ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, ఏపీ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తదితర సంస్థలకు సంబంధించిన కార్యకలాపాలపై అధికారులతో చర్చించనుందని కలెక్టర్ తెలిపారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

మారినా నేటి తరానికి ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి రామాయణ మధుర కావ్యం ఎంతో ఆదర్శవంతమైనదని, సంస్కృత శ్లోకాలు మొదట రచించినందు కు వాల్మీకి మహర్షిని ఆదికవిగా, రామాయణాన్ని ఆదికావ్యంగా పిలవడం జరిగిందని ఎస్పీ అన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షిగా మారగలరని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ఆయన జీవితాన్ని ఆదర్శంగా ప్రతి ఒక్కరూ తీసుకొని ముందుకు సాగాలన్నారు.

గృహ నిర్మాణాల పురోగతిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి గృహ నిర్మాణ పురోగతిపై ఎంపిడీఓలు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. నెలకు కేవలం 2 లేదా 3 మాత్రమే పూర్తి చేస్తున్నారని, వచ్చే మార్చి 31 వ తేదీ లోపు నిర్మాణాలను పూర్తి చేస్తేనే లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు జరుగుతాయని, పూర్తి చేయకపోతే పథకం ముగింపు అవుతుందన్నారు. కాంట్రాక్టర్లు, లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కృషి చేయాలని, ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం అందిస్తున్న సంగతిని వివరించాలన్నారు. వెలుగు పథకం కింద అవసరమైన వారికి రుణాలు అందిస్తారని, సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలోని కొన్ని లేఔట్లను మెరక చేయవలసిన అవసరం ఉందని, లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడం లేదని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అలాంటి సమస్యలు ఉన్న లేఔట్ల వివరాలను ఈ నెల 21వ తేదీన పురోగతిపై సమీక్షిస్తామని, వివిధ దశల్లో ఉన్న గృహాల నిర్మాణాలను ముందుకు తీసుకెళ్లి పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ కార్య నిర్వహణ అధికారి బుజ్జిబాబు, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు హరిహరనాథ్, సాయిబాబు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, మార్కెఫెడ్ డీఎం మురళీ కిషోర్, మార్కెటింగ్ ఏడి నిత్యానంద్, ఎంపిడిఓలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాల మెరుగునకు చర్యలు

అన్నారు. తుళ్లూరు, నార్త్ పోలీస్ సబ్‌డివిజన్ల పోలీస్ అధికారులతో గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు విషయాల గురించి ఆరా తీశారు. తుళ్లూరు, నార్త్ డీఎస్పీలు తమ సబ్ డివిజన్ల పరిధిలోని పోలీస్ స్టేషన్లను, పోలీస్ స్టేషన్ల అధికారుల వివరాలను, శాంతిభద్రతలకు సంబంధించిన పలు విషయాలను, నేరాలు, కేసులకు సంబంధించిన విషయాల గురించి ఎస్పీకి వివరించారు. వీవీఐపీ, వీఐపీలు ఎక్కువగా రాకపోకలు సాగించే, నివసించే ప్రాంతాలు ఎక్కువగా తుళ్లూరు, నార్త్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్నాయని, అక్కడ భద్రత పరంగా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ భద్రత ప్రమాణాలను మెరుగుపరచాలని ఆదేశించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల కార్యకలాపాలను నిరోధించే విధంగా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని, పాత నేరస్తుల కదలికలపై దృష్టి సారించి వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించి, వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రఖ్యాత విద్యాసంస్థలు ఎక్కువగా రెండు సబ్ డివిజన్లలోనే కేంద్రీకృతం అయ్యి ఉన్నాయని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పగలు, రాత్రి గస్తీని పటిష్టపరచి విద్యార్థులకు తగిన భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయానికి, హైకోర్టుకు జడ్జిలు, వీవీఐపీ, వీఐపీలు రాకపోకల సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీటీవీ కెమెరాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయించాలని, డ్రోన్ బీట్ కూడా నిర్వహిస్తూ, ఓపెన్ డ్రింకింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటూ శాంతిభద్రతలను పరిరక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తుళ్లూరు డీఎస్పీ మురళీ కృష్ణ, నార్త్ డీఎస్పీ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-మైలవరం: మండలంలోని లయన్స్ జిల్లా సేవా యజ్ఞంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వరదేవస్థానం నందు బుధవారం ఉచిత మెగా కంటి, షుగర్ పరీక్షలు నిర్వహించబడునని నిర్వాహకులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు.

పరిటాలకు స్వచ్ఛ గ్రామ పంచాయితీ అవార్డు

విశాలాంధ్ర-కంచికచర్ల : స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల పంపిణీలో జిల్లా స్థాయిలో మండలం పరిటాల గ్రామ పంచాయతీ స్వచ్ఛ గ్రామ పంచాయితీ అవార్డు సాధించింది. పరిటాల సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి ఎం. సాంబశివరావు లు మంగళవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ శా, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, జిల్లా పంచాయతీ అధికారి లావణ్య చేతులమీదుగా సర్పంచ్, ఈవోలు స్వచ్ఛ ఆంధ్ర అవార్డును అందుకున్నారు. పరిటాల గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి ఎం. సాంబశివరావు లు కృషి చేయడంతో పాటు మొక్కల పెంపకం పారిశుద్ధ విషయంలో పంచాయితీని అగ్రగామిగా నిలపడంతో జిల్లా స్థాయిలో ఉత్తమ స్వచ్ఛ గ్రామ పంచాయితీ అవార్డు సాధించింది. ఈ సందర్భంగా పంచాయతీకి మెమెంటో, ప్రశంస పత్రం లభించింది. నందిగామ ఆర్డీవో కే. బాలకృష్ణ, కంచికచర్ల ఎంపీడీవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో ఏసుబాబులు అవార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు పరిటాల గ్రామ పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

వార్డుల పునర్విభజనపై కౌన్సిల్‌లో రగడ

విశాలాంధ్ర-ఉయ్యూరు : ఉయ్యూరు మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్లో మంగళవారం చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశములో వార్డుల పునర్విభజనను వ్యతిరేకిస్తూ అధికారులపై ఆందోళన వ్యక్తంచేసి, అసంతృప్తిని తెలియ జేశారు. నగరపంచాయితీ స్థాయి నుండి పురపాలక సంఘం గ్రేడ్-2 గా అప్ గ్రేడ్ అయిన నేపథ్యంలో వార్డుల పునర్విభజన చేయాలన్న ప్రభుత్వఉత్తర్వుల మేరకు విభజన చేసి 20 నుంచి 29 వార్డులకు పెంచినట్టు టీపీఓ ఆషా కౌన్సిల్ సమావేశములో అజెండాలోని అంశాన్ని కౌన్సిలర్ల ఆమోదానికి తెలియజేసింది. దీనిపై పలువురు కౌన్సి లర్లు అభ్యంతరం వ్యక్తంచేస్తూ వార్డుల విభజన పొంతన లేకుండా ఉందని, పాత వార్డులో కొంతమేర కొత్త వార్డులో చేర్చి అర్థం పర్థం లేకుండా చేశారని ప్రతిపక్షంతో పాటు అధికారపార్టీకి చెందిన వారు టీడీపీకౌ నిలదీశారు. విభజన చేసిన తరువాత ముందస్తు సమాచారం లేకుండా కౌన్సిల్‌లో వార్డుల వివరాలు పెడతారా అని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి పునర్విభజన చేయాలని, కౌన్సిలర్ల అభిప్రాయాలు కూడా పరిశీలించి తిరిగి విభజన చేపట్టాలని వైస్ చైర్మన్ సోలె సురేశ్, కౌన్సిలర్లు సుధాకర్, పండ్రాజు సుధారాణి, పలియాల శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు తదితరులు సూచించారు. విభజనపై అభ్యంతరాలుంటే లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కౌన్సిలర్లకు చైర్మన్ సూచించారు. కమిషనర్ జాస్తి రామారావు, ఉద్యోగులు సమావేశములో పాల్గొన్నారు.

కలంకారి క్లస్టర్‌కు వ్యతిరేకం కాదు

విశాలాంధ్ర-పెడన : కలంకారి క్లస్టర్ కు తాము వ్యతిరేకం కాదని అయితే క్లస్టర్ కోసం మున్సిపాలిటీ స్థలాలను ఇవ్వలేమని మున్సిపల్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలోని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ క్లస్టర్ కోసం అధికారులు పట్టణంలో ఎంపిక చేసిన నాలుగు స్థలాలను గతంలోనే ఇతర అవసరాలకు కేటాయించటం జరిగిందని వారు గుర్తు చేశారు. ఇతర అవసరాల కోసం కేటాయించబడి వివిధ శాఖల అధీనంలో ఉన్న స్థలాలను క్లస్టర్ కు ఇవ్వటం సాధ్యం కాదని వారు స్పష్టం చేశారు. క్లస్టర్ కమిటీ సభ్యులు క్లస్టర్ విషయమై కౌన్సిల్ సభ్యులకు ఇంతవరకు సంప్రదించకపోవడం శోచనీయమని విమర్శించారు. కలంకారీ కార్మికుల మీద ప్రేమ ఉంటే క్లస్టర్ కమిటీ సభ్యులు ప్రభుత్వం సే 10 ఎకరాలు స్థలాలను కొనుగోలు చేయించి క్లస్టర్ ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, కౌన్సిలర్లు మెట్ల గోపి ప్రసాద్, పిచ్చుక సతీష్ బాబు, సిరివెళ్ల. జై ఏసు, బాబూలాల్, వైసిపి నాయకులు కోమట్ల అనిల్ కుమార్,బైలపాటి. చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపుల్లో విస్తృత తనిఖీ

విశాలాంధ్ర -కంచికచర్ల : జిల్లాలో నకిలీ మద్యం వెలుగు చూసిన నేపథ్యంలో కంచికచర్ల పట్టణంలోని మద్యం షాపుల్లో మంగళవారం ఎక్సైజ్ సీఐ విస్తృత తనిఖీ చేసారు.కంచికచర్ల, వీరులపాడు మండలం పరిధిలోని మద్యం దుకాణాలపై మంగళవారం నుంచి సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కంచికచర్ల ఎక్సైజ్ సీఐ ఆశ పున్నిషా బేగం వీరులపాడు మండలంలోని శరవణ భవ, లక్ష్మీ గణేష్, వెల్లంకిలో రాయల్ వైన్స్, కంచికచర్ల మండల పరిధిలోని 5 షాపులు తనిఖీలు చేశారు.కూల్ డ్రింక్, కిరాణా షాపుల్లో సైతం తన సిబ్బందితో తనిఖీ చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ తెలిపారు.

కుక్కల దాడిలో గాయాలు

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో కుక్కలు దాడి చేయటంతో పలువురు తీవ్రగాయాలకు గురయ్యారు. విస్సన్నపేట పంచాయతీ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో ఒక కుక్కల మంద తొలుత వీసం సుజయకుమారిపై దాడి చేయగా, అనంతరం సమీపంలోని కోలేటి శ్రీనివాసరావుకు చెందిన మేకల మందపై దాడికి పాల్పడి, రెండు మేకలను గాయపరిచాయి. అక్కడి నుంచి కోలేటి పుల్లయ్య, వజ్రపు స్వప్న, సమీపంలో ఆడుకుంటున్న ఇరువురు చిన్నారులు కుక్కల బారిన పడి, గాయాలపాలయ్యారు. గుర్తించిన గ్రామస్తులు కుక్కల మందను పారద్రోలే యత్నం చేయగా, పంట పొలాల వైపు పారిపోతూ, మార్గమధ్యంలో మరో ముగ్గురిని గాయపరిచి, చంద్రుపట్ల గ్రామం వైపు పారిపోయినట్లు ఆప్రాంత వాసులు తెలిపారు. గాయపడిన బాధితులు విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికి చేరుకుని, వైద్యసేవలు పొందారు.

గౌడ సంఘం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడిగా బొర్రా మురళి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : మండలంలోని పడతడిక గ్రామానికి చెందిన బొర్రా మురళి కృష్ణా జిల్లా గౌడ సంఘం ఉపాధ్యక్షులుగా నియమితుల య్యారు. ఈ మేరకు గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు మోర్ల ఏడుకొండలు నుండి నియామక పత్రం అందినట్లుగా మురళి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. పదవిలో నియమించిన సంఘ నాయకులకు మురళి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం యొక్క అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ప్రకటన లో పేర్కొన్నారు.

కంచికచర్ల పంచాయతీకి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు

విశాలాంధ్ర -కంచికచర్ల : కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావుకి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా ప్రశంసా పత్రం అందించారు. శానిటరీ మేస్త్రి గా పనిచేస్తున్న బెజ్జం భూషణం కి జిల్లాస్థాయి స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర బహుమతి ప్రధానోత్సవంలో (స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్) ఉత్తమ పనితీరు కనబరిచిన సందర్భంగా ప్రశంసా పత్రం, అవార్డు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి వి సుబ్రహ్మణ్యం, స్వచ్ఛ ఆంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మిషా ప్రశంస పత్రం అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ వి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సీజేపై దాడికి ఖండన

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సుప్రీం ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)జస్టిస్ బి.ఆర్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజా స్వామిక దేశంలో ఇటువంటి సంఘటనలు మరొక సారి జరగకుండా భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవటంతో పాటు దాడికి యత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ సూచించారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ సీజేఐపై జరిగిన దాడిని చీకటి దినంగా భావిస్తున్నామన్నారు. నీరు వృధాగా సముద్రంలో కలవకుండా చెక్ డ్యాములు నిర్మించి నీరును పొదుపు చేసుకోవాలన్నారు. వందేళ్ల క్రితం గుంటూరు కృష్ణ ప్రజలు మీరు లేకపోవడం వలన పంటలు పండించుకోలేక ఆకలికి అలమటిస్తున్న వేళలో వాసిరెడ్డి కుటుంబం ప్రజలను ఆదుకున్నది. ఇలాంటి కరువు పరిస్థితులు పునరావృతం అవ్వకుండా చెక్ డ్యాములు నిర్మించాలన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం : సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): వాల్మీకి మహర్షి జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని విజయవాడ పోలీస్ కమి షనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. మంగళవారం విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో పవిత్ర రామాయణ ఇతి హాస రచయిత వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజశేఖరబాబు మాట్లా డుతూ వాల్మీకి కీర్తి ప్రతిష్ఠలను ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. సామాన్య ప్రజలకు రామాయణం సులు వుగా అర్థమయ్యే విధంగా రామాయ ణాన్ని రచించిన వాల్మీకిని మనమందరం గుర్తుంచుకోవాల్సిన బాధ్యతుందన్నారు. యుగాలు మారినా చెక్కుచెదరని కుటుం బ విలువలు, ధర్మం, మానవ సంబంధా లను బోధించే ఉన్నతమైన ఆదర్శ కావ్యంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి సమాజానికి అందించారని తెలిపారు. వేటగాడు రత్నాకరుడు, మహర్షి వాల్మీకిగా మారిన వృత్తాంతం మనిషిలో మార్పు చేస్తే మహర్షి కాగలరని నిరూపించారని అన్నారు. ఈ మహనీ యుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శం గా తీసుకుని జీవితంలో ధర్మబద్ధంగా ముందుకు సాగాలన్నారు. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కుటుంబ మానవ తా విలువలను పెంపొందించుకోవాలని చెప్పారు. అనంతరం వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వేణుగోపాల స్వామి మాస కళ్యాణం

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలిలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో మంగళవారం నాడుపౌర్ణమి సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి మాస కళ్యాణము ఆలయ ప్రధాన అర్చకులు తిరున గరి. గోపాల చార్యులు వేదమంత్రాలతో స్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మాస కళ్యాణము మహోత్సవంలో 10 మంది దంపతులు పీటల మీద కూర్చుని స్వామివారికి కన్యాదానం చేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి నేల. సంధ్య, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

8న ఉమ్మడి కృష్ణా జిల్లాల సెపక్ తక్రా జట్ల ఎంపిక

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఈ నెల 8న ఉమ్మడి కృష్ణా జిల్లా సెపక్ తక్రా అసోసి యేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల బాలికల, జట్లను ఎంపిక చేయనున్నట్లు జిల్లా కార్యదర్శి ఎం పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈ నెల 11, 12 తేదీలలో చీరాల డీఎస్ఏ స్టేడియం, బాపట్లలో జరిగే పోటీలలో జిల్లాకు ప్రాతినిధ్యం వహి స్తారన్నారు. జూనియర్ విభాగంలో 1-1- 2007 తర్వాత పుట్టిన వారు మాత్రమే పోటీల్లో పాల్గొనేం దుకు అర్హులన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 8 వ తేదీ సాయంత్రం 4 గంటలకు 4 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డ్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ లతో సెలక్షన్స్ కు హాజరు కావాలన్నారు.

బీసీ, ఈబీసీ, కాపులకు రుణాలపై విచారణ

విశాలాంధ్ర-ఉయ్యూరు : బీసీ, ఈబీసీ, కాపు రుణాల మంజూరు కాకపోవడం పై బీసీ కార్పొరేషన్ కార్యాలయ అధికారి సమ్మెట నాగవెంకట దుర్గా ప్రసాద్ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో విచారణ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీ, ఈబీసీ, కాపుల కు రుణాలు మంజూరు నిమిత్తం ఈసంవత్సరం జనవరిలో జీవో జారీచేయ గా దరఖాస్తు చేసుకున్నవారికి ఇంటర్వ్యూలతో లబ్ధి దారులను ఎంపిక చేసి 9 నెలలు గడుస్తున్నా రుణాలు ఇవ్వకపోవడంపై యుఎఫ్ఆర్టీఐ ప్రతినిధులు గతనెల 29న జిల్లాకలెక్టర్కు పీజీఆర్ఎస్లో ఫిర్యాదు మేర విచారణ చేసినట్లు బీసీ కార్పొరేషన్ కార్యాలయ అధికారి తెలిపారు. విచారణలో ఎఫ్ఆర్టీఐ రాష్ట్ర కో-కన్వీనర్ జంపాన శ్రీనివాసగౌడ్, కోస్తాజిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఆర్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజ యవాడ ఎస్ఆర్ఆర్ & సీవీఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం కృష్ణలంకకు చెందిన వెంకట రవి(25) ప్రభుత్వ కళాశాలలో డీగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. చదువులో చురుగ్గా ఉంటాడు. కళాశాల రెండో భవనం నుంచి ఒక్కసారిగా కిందకు దూకాడు. కాళ్లకు తీవ్రగాయాలైయ్యాయి. వెంటనే ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పై మాచవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడ వాకర్స్ క్లబ్ అభినందన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నడక ద్వారా తమ ఆరోగ్యం కాపాడుకుం టూ, అస్తవ్యస్థ సమాజ నడత మార్చాలనే ధ్యేయంతో వాకర్స్ క్లబ్స్ నిర్వహిస్తున్నట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు 2026గా నూతనంగా ఎన్నుకోబడిన రావి కృష్ణారావు అన్నారు. విజయవాడ వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు రావి కృష్ణారావును అభినందించారు. వాకర్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించి, దేశ విదేశాల్లో అనేక శాఖలుగా సేవలు అందిస్తుంది, ఆంధ్రప్రదేశ్ కు చెందిన రావి కృష్ణారావు జాతీయ అధ్యక్షుడుగా ఎన్నిక కావటం గౌరవప్రదం అని విజయవాడ వాకర్స్ అధ్యక్షులు ఎం. ప్రభాకర్ రావు అన్నారు. లయన్స్, వాకర్స్, స్వచ్ఛంద సంస్థల ద్వారా శాశ్వత ప్రయోజనాలతో కూడిన పథకాలను రూపకల్పన చేసారని కోశాధికారి మద్దినేని చక్రధర్ అన్నారు. సంస్థ కార్యదర్శి వనమా విశ్వేశ్వర రావు, బోడె ఆంజనేయ రాజు, పూర్వపు గవర్నర్ తల్లం గంగాధరన్ పాల్గొని రావి కృష్ణారావు ను సత్కరించారు. జాతీయ విపత్తుల్లో సహకరించే లిమహత్మాగాంధీ ఫెలోషిప్‌ల ద్వారా అత్యధిక నిధులు సమీకరించి దేశ ప్రగతికి కృషిచేస్తాను అని సత్కార అనంతరం రావి కృష్ణారావు స్పందించారు.

ఘనంగా వాల్మీకి జయంతి



విశాలాంధ్ర-జగ్గయ్యపేట : వాల్మీకి జయంతిని పురస్కరించుకుని జగ్గయ్యపేట పట్టణ వాల్మీకి (బోయ)సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టగూడెంలో ఉన్న వాల్మీకి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వాల్మీకి గురువును ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని సూచించారు. వాల్మీకి బోయ కులాన్ని బీసీల నుండి ఎస్టీలోకి మార్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సంఘ సభ్యులు భోగ్యం నాగులు, చిప్పగిరి సైదులు, సాగి శ్రీను, మల్ల రామారావు,కోటేశ్వరరావు, తిరుపతిరావు, భోగ్యం వెంకట రమణ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ఒకరి మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: వేల్పూరు గ్రామానికి చెందిన చీకుర్తి నరసింహారావు(50) తాడంకి వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో తలకు బలమైన గాయమై మృతి చెందినట్లు పమిడిముక్కల సి.ఐ.చిట్టిబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంత కాలంగా విజయవాడ లో నివాసం ఉంటూ పెయింటింగ్ పనిచేసు కుంటూ మంగళవారం గోపువానిపాలెం సర్వీసు రోడ్డు నుండి తాగండి వైపు వచ్చే నేపథ్యంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో కిందపడి తలకు బలమైన దెబ్బ తగలటంతో నరసింహ రావు అక్కడికక్కడే మృతిచెందాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల పంపినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడుని స్థానికులు తెలిపారు.

CHANGE OF SURNAME

I, CHUNDURU TANUJA (Old Name), **W/O. CHUNDURU MURALI KRISHNA,** Resident of Flat No.301, Sohan Satya Enclave, Guntupalli, NTR Dist, Andhra Pradesh-521241. I have Changed my name as **INNAMURI TANUJA** (New Name), **W/o. CHUNDURU MURALI KRISHNA,** Hereafter my name is Known as **INNAMURI TANUJA** (New Name), **W/o. CHUNDURU MURALI KRISHNA.**

మహారాజ శ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి విజయవాడ వారి కోర్ట్
I.A.NO. 5/2025 IN
I.A.NO.433/2018 IN O.S.NO. 71/2018
Between :
మట్ల సుదాకర్ మరియు వగైరాలు
– పిటిషనర్స్
మరియు
చింతపల్లి తానియా మరియు వగైరాలు
– రెస్పాండెంట్స్
TO,
చింతపల్లి రత్నకుమారి, W/O లతీష్ బాబు @లతీష్ కుమార్ @లతీష్, D/O. దారం పూర్ణచంద్ర రావు, హిందువు, వయస్సు 31 సంవత్సరములు, c/o. హనుమంత రావు. D.No. 18-10/2-6/1, 7th లైను, కేదారేశ్వరపేట్, విజయవాడ-520 003, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
పై నెంబర్ పిటిషన్లో పలుమార్లు మీకు సమన్లు పంపినప్పటికిన్ని మీరు పై కోర్టు వారి ఎదుట హాజరు కానందున, మీరు ది:24-10-2025వ తేదీన ఉదయం గం.10-30ని.లకుపై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను లేని యెడల మీ పరోక్షంగా తగిన ఉత్తర్వులు జారీ చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
విజయవాడ,
ది: 08-10-2025
శ్రీ మదిరి శ్యామల రావు
శ్రీమతి నూకతోటి ప్రమీల,
అడ్వకేట్స్, విజయవాడ.

మహారాజ శ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి విజయవాడ వారి కోర్ట్
I.A.NO. 4/2025 IN
O.S.NO. 71/2018
Between :
మట్ల సుదాకర్ మరియు వగైరాలు
– పిటిషనర్స్
మరియు
చింతపల్లి తానియా మరియు వగైరాలు
– రెస్పాండెంట్స్
TO,
చింతపల్లి రత్నకుమారి, W/O. లతీష్ బాబు @లతీష్ కుమార్ @లతీష్, D/O. దారం పూర్ణచంద్ర రావు, హిందువు, వయస్సు 31 సంవత్సరములు, c/o. హనుమంత రావు. D.No. 18-10/2-6/1, 7th లైను, కేదారేశ్వరపేట్, విజయవాడ-520 003, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
పై నెంబర్ పిటిషన్లో పలుమార్లు మీకు సమన్లు పంపినప్పటికిన్ని మీరు పై కోర్టు వారి ఎదుట హాజరు కానందున, మీరు ది:24-10-2025వ తేదీన ఉదయం గం.10-30ని.లకుపై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను లేని యెడల మీ పరోక్షంగా తగిన ఉత్తర్వులు జారీ చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
విజయవాడ,
ది: 08-10-2025
శ్రీ మదిరి శ్యామల రావు
శ్రీమతి నూకతోటి ప్రమీల,
అడ్వకేట్స్, విజయవాడ.

కౌన్సిల్ అజెండాపై మేయర్ సమీక్ష

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఈనెల 8వ తేదీన జరిగే విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ ఎజెండాపై మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి స్థానిక నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్లో మంగళవారం వివిధ శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అదనపు ఎజెండాలోని ప్రతిపాదనలను ఆయా శాఖాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలకు అధికారులు అందరూ సహకరించాలని, ప్రజల కోసం నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు. ఏజెండాలోని వివిధ అంశాలపై ఆయా శాఖాధికారులతో విపులంగా చర్చించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జున్‌రావు, ఎస్ఈ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సురేఖ, శ్రీనివాస్‌రెడ్డి, సామ్రాజ్యం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, స్టేట్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్‌రెడ్డి, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకికి ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఆయనకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వీఎంసీ అధికారులు మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాల్మీకి జయంతి మనకు ఆయన జీవిత పాఠాలను నేర్పటంతో పాటు రామాయణ మహాకావ్యాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే.అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, మేనేజర్ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

విస్సన్నపేటలో వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేటలో వాల్మీకి జయంతి సందర్భంగా పలువురు ఘనంగా నివాళులర్పించారు. రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేయగా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విస్సన్నపేట పంచాయతీ కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి కె.హరికృష్ణ కుమార్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేయగా, అధికారులు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

పోషకాహారంతో ఆరోగ్యం భద్రత

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఆరోగ్యకరమైన జీవన శైలికి పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బి ఉష అన్నారు.పోషకాహార మాసోత్సావాలలో భాగంగా పమిడిముక్కల అంగన్వాడీ లో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఇంటి పెరట్లో ఆకు కూరలు పండ్లు ఔషద మొక్కలు పెంచవచ్చని తద్వారా మనం మంచి ఆహారం తీసుకోవచ్చని తెలిపారు.ఆయా మాసాలలో దొరికే పండ్లు కూరగాయలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

12 మందికి సీఎంఆర్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : పేదల పక్షపాతి సిఎం చంద్రబాబు అని, పేద వర్గాల ఉన్నతికి ఎన్టీఆర్ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో నియోజకవర్గ పరిధిలోని 12మంది బాధిత కుటుంబాలకు రూ.6.23లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో రెండు కోట్ల 30 లక్షల చెక్కులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధాకృష్ణ, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, కడియాల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

భూషణగూళ్లలో పోషకాహారాలపై ర్యాలీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పెదపారుపూడి సెక్టార్ పరిధిలోని భూషణగూళ్ళ అంగనవాడి కేంద్రంలో సూపర్వైజర్ జి. అరుణ కుమారి ఆధ్వర్యంలో భూషణగూళ్ళ గ్రామంలో పోషకాహార మాసరోత్సవాలపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు నాగమణి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

జమీదింటకుర్రులో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ సెక్టార్ పరిధిలోని జమిదింటకుర్రు అంగనవాడి కేంద్రంలో సర్పంచ్ పునుకొల్లు శివరాం ప్రసాద్ అధ్యక్షతన ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ ఎం. శివ నాగమణి ఆధ్వర్యంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని రాగి పిండితో తయారుచేసి ప్రదర్శించారు. ప్రతి ఒక్క మహిళ రక్తహీనతకు గురికాకుండా గృహ ఆవరణలోనే సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, మునగ ఆకులు, కలిగిన పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని మంగళవారం సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంటా కృష్ణవేణి, అంగనవాడి కార్యకర్త సుశీల తదితరులు పాల్గొన్నారు.

న్యాయమూర్తులపై దాడికి కాంగ్రెస్ ఖండన

విశాలాంధ్ర-తిరువూరు: స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్ పై సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ తన యొక్క షూ తో దాడికి యత్నించటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని, అది ప్రధాన న్యాయ మూర్తి పై దాడి మాత్రమే కాదని ప్రజా స్వామ్యంపై జరిగిన దాడి అని, మత విద్వేషానికి ప్రతి బింబం అని అలాంటి దాడులను ప్రతి ఒక్కరు ముక్త కంఠంతో ఖండించాలని, దాడులకు యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని, తిరువూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాష్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు జీవన్ బాబు, ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఉప్పలపాటి లక్ష్మీ దాస్, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు గంజా కృష్ణ మోహన్ దూయ పట్టినారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ ఇన్చార్జి చిన్నంశెట్టి నాగేశ్వరరావు, గంధం శ్రీనివాసరావు,కొత్తగుండ్ల గోపాలకృష్ణ, కుంచం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : జీఎస్టీ ఛాంపియన్ షెడ్యూల్ లో భాగంగా మంగళవారం కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో కూచిపూడి సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఆధ్వర్యంలోవిద్యార్థినీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఇన్చార్జి హెచ్ఎం జే. కవిత పర్యవేక్షణలో కొనసాగిన ఈ పోటీలకు కూచిపూడి సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి ఉమామహేశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్ ఏ అరుణ, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఏ రామ్ ఫణీంద్ర పాల్గొనగా పాఠశాల ఉపాధ్యాయులు సహకరించారు.

జి.ఎస్.టి. 2.0పై అవగాహన సదస్సు.

మొవ్వ వి.ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లో మొవ్వ-1 సచివాలయం, కామర్స్, ఎకనామిక్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జీఎస్టీ 2.0 అవగాహన సదస్సు నిర్వహించారు. కామర్స్ విభాగాధిపతి బి శివ నాగేశ్వరరావు, ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ జి సురేష్ బాబు, మొవ్వ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఏ నాగ వెంకట మహేష్, వైస్ ప్రిన్సిపాల్ కె ఆర్ మంజుల, అధ్యాపకులు డాక్టర్ ఎల్ వి కృష్ణారావు జి కరుణశ్రీ, డాక్టర్ సిహెచ్. ఆనందకుమార్, డాక్టర్ కే వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్.ఎన్. శ్రీనివాస్ మూర్తి, కెప్టెన్ ఆర్ వెంకయ్య తదితరులు పాల్గొని ఈఅంశంపైప్రసంగించి విద్యార్థిని విద్యార్థులలో అవగాహన కల్పించారు.

వ్యర్థాలను వేరు చేసి సేకరించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుధ్య నిర్వాహణలో వ్యర్థాలను వేరు వేరుగా సేకరించాలని, వర్షపు నీటి నిల్వాలు రోడ్లపైన ఉండరాదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ మంగళవారం లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, విశాలాంధ్ర రోడ్డు, బి.ఆర్.టీ.ఎస్ రోడ్డు, ఎన్ఆర్‌పి రోడ్డు, శివాలయం వీధి, భగత్‌సింగ్ రోడ్డు, చల్లపల్లి వారి వీధి, కేదారేశ్వరపేట, రామలింగేశ్వరపేట, లోటస్ ల్యాండ్మార్క్, సీకే రెడ్డి రోడ్డు, బుడమేరు వంతెన, దేవీనగర్ మెయిన్ రోడ్డు, మధురానగర్ ఆర్ఓబి, అయోధ్యనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటివద్దనే వ్యర్థాలను వేరు చేసి సేకరించాలని, తడి, పొడి చెత్తను వేరుచేసి ప్రజల నుండి సేకరించాలని, రోడ్లపై వర్షపు నీటి నిల్వాలు ఎక్కడ ఉంచరాదని, ఎప్పటికప్పుడు మోన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ నీటి నిల్వలను వాహనాల సాయంతో తొలగించాలని ఆదేశించారు.

ధర్నాకు వెళ్లిన పాప్టోనేతలు

విశాలాంధ్ర-కూచిపూడి : విజయవాడ ధర్నా చౌక్‌లో మంగళవారం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ‘చలో విజయవాడ’ కార్యక్రమానికి మొవ్వ మండలంలోని ఏపీటిఎఫ్, ఎస్టీయూ, యుటిఎఫ్, ఏపీటిఎఫ్ 1938 యూనియన్ నుంచి పలువురు నాయకులు తరలి వెళ్లారు. ఏపీడిఎఫ్ యూనియన్ తరపు తరలి వెళ్లిన నాయకులకు రాష్ట్ర ఏ.పీ టి.ఎఫ్. ఉపాధ్యక్షులు ఈ.వి రామారావు నాయకత్వం వహించారు

హెచ్ఐవి నిర్లక్ష్యం చేయొద్దు

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, కృష్ణాజిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో మంగళవారం మొవ్వ మండలం లోని కాజ, కోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. క్లస్టర్ లింక్ వర్కర్స్ సిహెచ్ తాయారమ్మ కె వినయ్ కుమారి, లు మాట్లాడుతూ హెచ్ఐవి మరియు లైంగికంగా సంక్రమించే అంటూ వ్యాధి గురించి ప్రసంగించారు.

క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి : సూపర్ జి ఎస్ టి మరియు సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంగళవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి సూపర్ మార్కెట్, మెడికల్ షాపులు, ఎలక్ట్రికల్ షాపులు, బట్టల దుకాణాలు తోపాటు ఇతర వ్యాపార సంస్థలను సందర్శించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జి.ఎస్.టి. 2.0 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి సత్యనారాయణ, అధ్యాపకులు నాగేశ్వరరావు, రంగనాయకులు, వాసు బాబు, ఆనందరావు లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రవాసాంధ్రులు జన్మభూమిపై దృష్టి పెట్టాలి: కాళహస్తి



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రవాసాంధ్రులు జన్మభూమి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని విశ్రాంత అడిషనల్ ఎస్పీ, పెదనందిపాడు విద్యా సంస్థల అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణ కోరారు. తాము చదువుకున్న విద్యాసంస్థలు, స్వగ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థి, సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన డాక్టర్ అళ్ల శ్రీనివాసరావుకు మంగళవారం గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని సత్య ఇన్వెస్టిగేషన్, సెక్యూరిటీ సర్వీసెస్ కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అమెరికా ఫ్లోరిడాలోని సెయింట్ లూయిస్‌లో ఉంటున్న డాక్టర్ శ్రీనివాసరావు పెదనందిపాడు కళాశాల అభివృద్ధికి రూ.2లక్షలు విరాళం అందజేశారు. అనేకమంది పేద విద్యార్థులను ఉపకార వేతనాలతో ప్రోత్సహించినట్లు సత్య నారాయణ ప్రశంసించారు. డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రవాసాంధ్రులు గ్రామాల అభివృద్ధికి సాయపడుతున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత పెరిగిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని కోరారు. పెదనందిపాడు విద్యాభివృద్ధి సంస్థ సుమారు 60 ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా ఉన్నట్లు తెలిపారు. కళాశాల అభివృద్ధికి నిరంతరం తాను తోడ్పాటు అందిస్తానన్నారు.

సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పొన్నూరు : ఏపీ సీఆర్డీఏ ఆదేశాల మేరకు మంగళవారం పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ఆధ్వర్యంలో సీఆర్డీఏ మాస్టర్ ప్లాన్ విజన్ డాక్యుమెంటరీ తయారు చేయుటకు అవగాహన సదస్సు జరిగింది. హైదరాబాద్ ఆర్వో కన్సల్టెన్సీ ఇంజనీరింగ్ లిమిటెడ్ సభ్యులు పాల్గొని ప్రజల వద్ద నుంచి పలు సలహాలు, సూచనలు తీసుకున్నారు. రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు.

సిబార్‌లో దంత వైద్య వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-పెదకాకాని : తక్కెళ్లపాడులో గల సిబార్ దంత వైద్య కళాశాలలో మంగళవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కళాశాల ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ నెల 9నుంచి 15వరకు కళాశాలలో విద్యార్థులకు, ప్రజలకు దంతవ్యాధులు నిర్ధారణ నియంత్రణ, చికిత్స పద్ధతులపై అవగాహన కల్పించుటకు దంత వైద్య వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనేకమంది విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదిగారని, అలాగే కళాశాలకు ప్రతిభ కనబరిచినందుకు అనేక అవార్డులు వచ్చాయని తెలియజేశారు. పొగాకు వల్ల కలిగే దుష్ప్రభావాలు నోటి క్యాన్సర్, నివారణ పద్ధతులు నేటి అనారోగ్యం వలన కలిగే ఇతర శారీరక రుగ్మతలు వాటి విభాగాలకు చెందిన నిపుణులు వివరిస్తారు. ఉచిత పరీక్షలు వైద్యం అందిస్తారన్నారు. డాక్టర్ ఎల్.కృష్ణమోహన్, ప్రిన్సిపల్ రమణారెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అలిమ్ బాషా, అనూషలకు సత్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రభుత్వం వివిధ కేటగిరీలలో అందజేసిన స్వచ్ఛ ఆంధ్ర-2025 అవార్డులలో మంగళగిరి పట్టణంలో ఎంటీఎంసీ తరఫున రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్వచ్ఛ ఎంటీఎంసీగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్న కమిషనర్ అలిమ్ భాషా, ఇందిరా నగర్ యూపీహెచ్సీ తరుపున జిల్లా స్థాయిలో ఉత్తమ స్వచ్ఛ హాస్పిటల్‌గా జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా చేతుల మీదుగా అవార్డు అందుకున్న డాక్టర్ పి.అనూషలను టీడీపీ నాయకులు మంగళవారం వారిని వేర్వేరుగా కలసి సన్మానించారు. ఎంటీఎంసీ కార్యాలయంలో అవార్డు అందుకున్న కమిషనర్ అలిమ్ భాషాను పెదవడ్లపూడి గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, నాయకులు శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. అనంతరం గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో అవార్డు అందుకున్న హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూషను కూడా అన్నే చంద్రశేఖర్, నాయకులు కలసి ఆమెను శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. కమిషనర్ అలిమ్ భాషా, డాక్టర్ అనూషలకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని అన్నే ఆకాంక్షించారు. టీడీపీ నాయకులు అన్నే నంద కిషోర్, బోయపాటి రమేష్, రంగిశెట్టి పెద్దబ్బాయి, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సమీకరణపై స్పష్టత ఇవ్వాలి

విశాలాంధ్ర-తాడికొండ : అమరావతి రాజధాని నిర్మాణ కార్యక్రమంలో భాగంగా రెండో విడత భూ సమీకరణపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. రాజధాని పేదలకు న్యాయం చేయాలని కోరుతూ నిడుముక్కల గ్రామంలో చేస్తున్న దీక్ష మంగళవారానికి 100వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నేటికీ న్యాయం జరగలేదన్నారు. రాజధానిలో నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణ విషయంలో పొంతనలేని ప్రకటనలు చేస్తుందని ఆరోపించారు. రెండో విడత భూ సమీకరణ అంటూ గ్రామాలలో సభలు, సమావేశాలు నిర్వహించిందని గుర్తుచేశారు. నాలుగు నెలలైనా ప్రభుత్వం భూ సమీకరణపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ స్వార్థ నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా దెబ్బతిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కొన్ని వర్గాలకు ఆదాయ వనరుగా మారిందన్నారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి సహకారం: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్‌ను గుంటూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరోగ్య రాజు(ప్రస్తుత అరండల్‌పేట సీఐ), కార్యదర్శి శివ ప్రసాద్(ప్రస్తుత లాలాపేట సీఐ) ఇతర అసోసియేషన్ అధికారులు ఎస్పీకి అసోసియేషన్ కార్యకలాపాలు, జిల్లా పోలీసు సిబ్బందికి అందిస్తున్న సేవలు, సహాయ సహకారాల గురించి వివరించారు. ఎస్పీ మార్గదర్శకత్వం, సహకారం లభిస్తే మరింత విస్తృత స్థాయిలో సేవలను అందించగలమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సురేష్(ప్రస్తుత జిల్లా వెల్ఫేర్ ఆర్ఐ), వైస్ ప్రెసిడెంట్ మైలా సాంబశివరావు(ఏఎస్ఐ), సభ్యులు బేబీ రాణి(ఏఎస్సై), లక్ష్మయ్య(హెడ్ కానిస్టేబుల్) తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిరామ్‌ను కలిసిన డీసీఎంఎస్ చైర్మన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌ను ఆయన కార్యాలయంలో గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టాభిరామ్‌కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ ప్రతి జిల్లా అభివృద్ధికి స్వచ్ఛత, పారిశుద్ధ్యం కీలక భూమిక వహిస్తాయన్నారు. ఆ దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజా మద్దతుతో విజయవంతం అవుతున్నాయని పేర్కొన్నారు. నిరంతరం పార్టీ బలోపేతానికి..ప్రజా సేవకు నిమగ్నమవుతున్న కొమ్మారెడ్డి పట్టాభిరామ్ భవిష్యత్‌లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

రాయితీపై బ్రోమోడయోలిన్ మందు

విశాలాంధ్ర-తెనాలి : గ్రామాల్లో మంగళవారం సామూహిక ఎలుకల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.విజయబాబు, మండల వ్యవసాయ అధికారి సుధీర్‌బాబు ఎలుకల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం బ్రోమోడయోలిన్ మందును 100% రాయితీపై అందిస్తోందని రైతులు దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఎలుకల వలన పంటకు జరిగే నష్టాన్ని రైతులకు వివరించారు. అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎలుకల నివారణ మందు పంపిణీ

విశాలాంధ్ర-పొన్నూరు : మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం సామూహిక ఎలుకల నివారణ మందులను వ్యవసాయ శాఖ అధికారులు రైతు సేవా కేంద్రాల వద్ద పంపిణీ చేశారు. పొన్నూరు ఏడిఏ. రామకోటేశ్వరి, కూటమి శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు బ్రోమోడయోలి మందును అందించారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించి అధిక దిగుబడులు పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : బాపణయ్యనగర్‌కు చెందిన వద్దె శ్రీనివాసరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకోగా రూ.1.20 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్ఓసీ) మంజూరైంది. నాయకులు మంగళవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో బాధితుని కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న అనారోగ్య బాధితులకు సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు అధ్యక్షులు తురకా వీర శేఖర్ బాబు, ప్రధాన కార్యదర్శి తోట కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీజేఐపై దాడి క్షమించరానిది..

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌పై జరిగిన అమానుష దాడి క్షమించరానిదని, దీనిని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్, కార్యదర్శి అవధానుల హరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ గవాయ్‌పై సుప్రీంకోర్టులోనే ఒక న్యాయవాది మతవాద అజెండాతో తన షూ తీసి దాడి చేయటం అమానుషమని వారు ధ్వజమెత్తారు. ఈ దాడి యావత్ న్యాయవాద వ్యవస్థ చెడ్డ పేరుకు గురికానుందన్నారు. న్యాయవాది మానసిక స్థితిపై కూడా పలు అనుమానాలు కలుగుతున్నాయని, న్యాయ వ్యవస్థకు జరిగిన ఈ అపచారంలో ఒక న్యాయవాది బాధ్యుడు కావటం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ తరహా ఘటనలతో న్యాయ వ్యవస్థ కలుషితం కాకుండా ప్రణాళికా చర్యలు వ్యూహాత్మకంగా చేపట్టాలని, ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో భద్రతా వైఫల్యం, నిఘా వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుందన్నారు. ఈ అమానుష ఘటనను యావత్ న్యాయవాదులే ఖండించటం ఇదొక దురదృష్టకరం అని, న్యాయవాదుల మనోభావాలను రాజ్యాంగ బద్ధంగా పరిష్కరించుకునే అనేక మార్గాలను దేశ అత్యున్నత ప్రజాస్వామ్యం మనకు కల్పించిందని తెలిపారు.

ముద్దాయిలను బైండోవర్ చేసుకున్న తహశీల్దార్

విశాలాంధ్ర-దుర్గి : 12 మంది ముద్దాయిలను దుర్గి పోలీసులు మంగళవారం తహశీల్దార్ కరుణ కుమార్ వద్ద హాజరు పర్చారు. దీంతో ఆయన ముద్దాయిలను బైండోవర్ చేసుకున్నారు. ఈసందర్భంగా తహశీల్దార్ ముద్దాయిలను విడివిడిగా గొడవ ఎందుకు జరిగింది..వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మరలా గొడవ పడి కేసు నమోదు అయితే రూ.5 లక్షలు జరిమానా, 6 నెలలు జైలు శిక్ష పడుతుందని హెచ్చరించారు.

చేతుల పరిశుభ్రతతోనే ఆరోగ్యం: మురళీకృష్ణ

విశాలాంధ్ర-తెనాలి : జిల్లా ప్రభుత్వ వైద్యశాల, సాలిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో మంగళవారం ఆశా డే జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత చేతుల వలన కలిగే అనర్థాలు తదితర అంశాలపై ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు పలు విషయాలు తెలిపారు. ముఖ్యంగా ఆహారం తీసుకోవడానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులను ఎలా పరిశుభ్ర పరచుకోవాలని ప్రయోగాత్మకంగా తెలియజేశారు. అపరిశుభ్రత చేతుల వలన నోటి ద్వారా వివిధ రకాల బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు మన శరీరంలోకి ప్రవేశించి వాంతులు, విరేచనాలు, డిసెంట్రీ, డయేరియా, కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వస్తాయని చెప్పారు. విద్యార్థి దశనుంచి పిల్లలకు మంచి అలవాట్లు అలవర్చుకోవాలని చెప్పారు. డాక్టర్ దివి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఆశ యాప్‌ను ప్రతి నిత్యం చేయాలని కోరారు. జిల్లా కుటుంబ సంక్షేమశాఖ వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గర్భిణీ నిర్ధారణ కిట్‌లను అందుబాటులో ఉంచుకొని అవసరమైన వారికి వినియోగించాలని చెప్పారు. అనంతరం కొత్తపేటలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలు హాస్టల్ నందు మెడికల్ క్యాంపు వైద్యాధికారిణి వేముల ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లలకు వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్ ఇరుగంటి నిరీక్షణరావు, సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరెడ్డి, శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అంది బాల చంద్రమౌళి, రవికుమార్, జంగం శ్యామ్, బండారు మల్లేశ్వరరావు, మున్నంగి రత్నాకరరావు, సయ్యద్ కరిముల్లా, ఆలా వేణుగోపాలరావు, కుంకల అంకమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘానికి మరో అవార్డు..

విశాలాంధ్ర-వినుకొండ: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర 2025లో భాగంగా పల్నాడు జిల్లాలో స్వచ్ఛ మున్సిపాలిటీ కేటగిరీలో వినుకొండ పురపాలక సంఘంకు మొదటి స్థానంలో అవార్డు వచ్చింది. జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్ల, శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గొనుగుంట్ల కోటేశ్వరరావు చేతుల మీదగా మున్సిపల్ కమిషనర్ ఎం.సుభాష్ చంద్రబోస్ అవార్డు అందుకున్నారు.

స్కూళ్లలో శానిటేషన్ పరిశీలన

విశాలాంధ్ర-వినుకొండ: స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ నవంబర్ నెల థీమ్ లో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ పట్టణంలోని పలు పాఠశాలలు పర్యవేక్షించి కనీస అవసరాలైన త్రాగునీరు, టాయిలెట్స్, స్కూల్ శానిటేషన్ మొదలగు వాటిని తనిఖీ చేసి స్కూల్ యాజమాన్యానికి తగు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పిల్లల్లో హ్యాండ్ వాష్ ప్రోగ్రాం గురించి అవగాహన కల్పించి విద్యార్థినులను పాఠశాల వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల హాజరు పరిశీలించి, డ్రాప్ ఔట్స్ నకు గల కారణాలు పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఇదేవిధంగా పట్టణంలోని అన్ని పాఠశాలల్లో ఇన్స్పెక్షన్స్ జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు, మేస్త్రీలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారి ఇల్లు, మిల్లులపై ఐటీ దాడులు

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ అధికారులు ఉదయం 6 గంటలు నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు. స్థానిక దాల్ మిల్ (కందిపప్పు మిల్లు) వ్యాపారికి చెందిన నివాసం, ఆయనకు సంబంధించిన రెండు కందిపప్పు మిల్లులపై మంగళవారం ఉదయం ఐటీ అధికారులు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. వ్యాపార లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, ఖాతా పుస్తకాలు, ఇతర కీలక వివరాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సోదాల్లో అక్రమాలు ఏమైనా గుర్తించారా, అనే పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది. ఐటీ దాడుల నేపథ్యంలో పట్టణంలో ఈ విషయంపై చర్చ నడుస్తోంది.

నడికూడిలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-దాచేపల్లి : రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నడికూడి సచివాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గోగసాని శ్రీనివాస యాదవ్, సచివాలయ ఉద్యోగులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో పోరుబాటకు ఉపాధ్యాయుల పయనం

విశాలాంధ్ర-దాచేపల్లి : సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో చేపట్టిన పోరుబాటకు ఎస్టీయూ మండల శాఖ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

దివ్యాంగుల పాఠశాలకు సరుకుల అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి : వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దాచేపల్లిలోని సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలకు నిత్యావసర సరకులను అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు ఉడుతా రాఘవన్, దివ్య దంపతుల కుమారుడు ధీరజ్ పుట్టినరోజు సందర్భంగా రూ.5 వేలతో కూడిన సరకులను ఉపాధ్యాయులకు ఇచ్చారు. ఫౌండేషన్ అధ్యక్షుడు తగరం ఆనంద్ కుమార్, ఉపాధ్యాయ సంఘ నేతలు వట్టెపు నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ వలీ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-యడ్లపాడు : ~బోయపాలెం సంఘం గోపాలపురం వెళ్ళే మార్గంలో 35 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని పురుషుడును గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అతను దుర్మరణం పాలయ్యారు. మంగళవారం గుర్తించిన పోలీసులు మృతదేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు యడ్లపాడు పోలీస్ స్టేషన్‌ను, యడ్లపాడు ఎస్సై 94407 96256, చిలకలూరిపేట రూరల్ సీఐ 94407 96268లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

స్వచ్ఛాంధ్రలో నెంబర్-1 స్థానమే లక్ష్యం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో వినుకొండకు నెంబర్-1 స్థానమే లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో చెత్తపై పన్ను వేసి మరీ ఎక్కడి వ్యర్థాలు అక్కడ వదిలేసి రాష్ట్రాన్ని ఓపెన్ డంపింగ్ యార్డ్ చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఆ దుస్థితి మార్చుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 85 లక్షల మెట్రిక్ టన్నులు, వినుకొండలోనే 25 వేల టన్నుల చెత్తను గడిచిన 15 నెలల్లో శుభ్రం చేశామన్నారు. మంగళవారం పట్టణంలోని డిగ్రీ కాలేజ్ వద్ద గల డంపింగ్ యార్డ్ వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వదిలేసి పోయిన లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను సెగ్రిగేట్ చేసి ఎరువుల తయారీ, రీసైక్లింగ్, విద్యుత్ ఉత్పత్తి ద్వారా చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నామని తెలిపారు. సవాళ్లను అవకాశంగా మార్చుకోవడం అంటే ఇది. అందుకే సీఎం చంద్రబాబుకి ఈరోజు దేశం, ప్రపంచ వ్యాప్తంగా అభినందనలు కురిపిస్తున్నారన్నారు. వైకాపా ప్రభుత్వంలో కనీస ఇంగితం లేకుండా డిగ్రీ కళాశాల వద్ద డంపింగ్ యార్డ్ పెట్టి చదువుకునే విద్యార్థుల్ని కూడా ఇబ్బందుల పాలు చేశారన్నారు. డిగ్రీ కాలేజ్, కారంపూడి రోడ్‌లో ఒకచోట, పసుపులేటి బ్రిడ్జ్ వద్ద మూడు చోట్ల పట్టణం మూడు వైపుల చెత్తకొండలు పేర్చారని, అలాంటి వాళ్లు చెత్తపై పన్ను ఎందుకు వేశారని ప్రశ్నించారు. ఇప్పుడు వ్యర్థాల శుభ్రంలో పల్నాడు జిల్లాలోనే వినుకొండ ప్రథమ స్థానం దక్కించుకోవడంపై మున్సిపల్ చైర్మన్, కమిషనర్, పారిశుధ్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌తోనే స్వర్ణాంధ్ర సాధ్యమన్నారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధించడం అందరి బాధ్యత అని అందు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుని అందుకుని స్వర్ణాంధ్రకు బాటలు వేసుకుందామని, ప్లాస్టిక్‌ను పూర్తిగా అరికడదామని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సజ్జ సాగుతో అధిక ఆదాయం

విశాలాంధ్ర-యడ్లపాడు : చిరు ధాన్యాలైన సజ్జపంట సాగుతో అధిక ఆదాయాలు పొందవచ్చునని, ఏడాది పొడుగునా పండే సజ్జ సాగుతో భూసారం పెంపుతో పాటు రైతులు ఆర్థికంగా స్థిరపడవచ్చునని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ పివి సత్యనారాయణ స్పష్టంచేశారు. ఏరువాక కేంద్రం వారి క్షేత్ర దినోత్సవం, రైతు సదస్సు కార్యక్రమం మండలంలోని జాలాది గ్రామంలో మంగళవారం నిర్వహించారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ జి శివన్నారాయణ మాట్లాడుతూ పోషక విలువలు పుష్కలంగా గల సజ్జ సాగుతో పశువులకు, మనుషులకు మంచి ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన సజ్జ పైరు సాగుచేసిన మానుకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 క్వింటాళ్ల వరకు తన సజ్జ పైరు దిగుబడులను ఇస్తుందని, నికరంగా ఎకరానికి 25 వేల రూపాయలు ఆదాయం ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎన్విఎస్ఎస్ దుర్గాప్రసాద్, చిరుధాన్యాల ప్రధాన శాస్త్రవేత్త వి.చంద్రమోహన్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.హరిప్రసాద్, పలువురు అధికారులు, ఉద్యానవన విశ్వవిద్యాలయ మాజీ డైరెక్టర్ గ్రామానికి చెందిన పోపూరి శివరామకృష్ణ, రైతులు, పరిశోధన విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-అమరావతి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని అమరావతి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు అన్నారు. మంగళవారం అమరావతి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ టి.పార్వతి మాట్లాడుతూ పోషక మాసోత్సవాలలో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గర్భిణీ స్త్రీలు గడిపే అవకాశం ఉంటుందని అన్నారు. కేసీపీఎస్ ఆధ్వర్యంలో అందించే సేవలు ప్రతిఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని అన్నారు. అనంతరం మహిళలకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలను తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-వినుకొండ: విఠంరాజుపల్లిలోని శ్రీ వివేకానంద బిఈడి కళాశాలలో నూతనంగా నిర్వహించిన డీఎస్సీలో ఎంపికైన టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : సకాలంలో కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని రేషన్ డీలర్స్‌ను తహశీల్దార్ కరుణ కుమార్ ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం డీలర్స్, విఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రేషన్ షాపులు సకాలంలో తెరిచి ఉండాలన్నారు. స్మార్ట్‌రైస్ కార్డులు ఫేస్ రీడింగ్, ఓటీపీ, తంబ్ ద్వారా కూడా పంపిణీ చేయవచ్చన్నారు. ఈ నెల 10వ తేదీ లోపు పంపిణీ చేయాలని సూచించారు. మిగిలిన కార్డులు కార్యాలయంలో అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యోబు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జునరావు, విఆర్వోలు, విఆర్ఏలు, డీలర్స్ పాల్గొన్నారు.

రోడ్డుపై గోతులను పూడ్చండి

విశాలాంధ్ర-మాచర్ల : మాచర్ల-గుంటూరు రహదారిపై నెహ్రూ నగర్ ప్రాంతంలోని బీటీ రోడ్డు గోతుల మయంగా మారింది. వర్షాల ధాటికి దెబ్బతిన్నా పట్టిం చుకునే నాధుడే కొరవయ్యాడు. గోతులలో వర్షపు నీరు నిలబడటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. రెండు రోజుల నుండి పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల ధాటికి రోడ్డుపై రెండు అడుగుల ఎత్తున వర్షపు నీరు పారటం, దీనికి తోడు రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనాలు సైతం ప్రమాదానికి గురవుతున్నాయి. ఇప్పటికైనా బీటీ రోడ్డుపై గుంతలను పూడ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

విద్యార్థులకు పరికరాలు అందజేత

విశాలాంధ్ర-చిలకలూరిపేట: విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రెక్టార్, ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ రామినేని శివరామ ప్రసాద్ చెప్పారు. మంగళవారం శారద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో తోటకూర రామకోటయ్య 25వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వెంకటరాయ శ్రీధర్ ఫౌండేషన్, రోటరీ, ఇన్నర్ వీల్ల సహకారంతో విద్యార్థులకు బోధనా పరికరాలు అందజేశారు. పాఠశాలకు రూ. 4 లక్షల విలువ చేసే 50 బెంచీలు, 12 ఎస్ చైర్స్,12 రాక్స్, నల్లు గ్లాస్ బోర్డ్స్ , 25 సైన్స్ చార్టులు, 20 ప్రముఖ శాస్త్రవేత్తల ఫోటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ రామినేని శివరామ ప్రసాద్ మాట్లాడుతూ ఫౌండేషన్ తరపున అందించిన రోబోటిక్స్ తరగతులకు క్రమం తప్పకుండా హాజరై మంచి పరిజ్ఞానాన్ని అర్జిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మ విశ్వాసముతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థాయికి చేరుకోగలరని తెలిపారు. కార్యక్రమానికి వితరణ శీలి అమెరికాకు చెందిన ఆళ్ల వెంకట్ ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వెంకటరాయ శ్రీధర్ ఫౌండేషన్ యూ హెల్ప్ యూఎస్ఏ వారి సహకారంతో, మూడు జిల్లా పరిషత్ స్కూళ్లలో రోబోటిక్ లెర్నింగ్ ప్రోగ్రాంని ప్రారంభించారు. ప్రతి పాఠశాలకు ఆర్గనైజర్లు రూ. 2.75 లక్షల విలువైన రోబోటిక్ కిట్లను అందించారు. వెంకటరాయ-శ్రీధర్ ఫౌండేషన్ కార్యదర్శి తోటకూర వెంకట నారాయణ, చిలకలూరిపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఉప్పుటూరు ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు కె.రత్నజ్యోతిలతో అవగాహన పత్రాలపై సంతకం చేశారు.

మట్టిలో మాణిక్యాలను తీర్చిదిద్దేలా స్కూల్ గేమ్స్ నిర్వహణ: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో క్రీడా మాణిక్యాలను వెలికి తీసేందుకు స్కూల్ గేమ్స్ నిర్వహణ ఎంతగానో దోహదం చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రస్తుతం సెకండరీ స్కూల్ గేమ్స్ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నామని, ఇక్కడ మండల స్థాయిలో ప్రతిభ చూపితే డివిజన్, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు వెళ్తారని అన్నారు. అదే క్రమంలో వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం నుంచి జాతీయ స్థాయిలో బ్యాడ్మింటన్‌లో 3వ స్థానం సాధించిన విద్యార్థినులను అభినందించారు. వినుకొండ ఎన్నెస్పీ కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.

ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. యువత క్రీడా స్ఫూర్తితో ఎదగాలని, ఆటల్లో రాణిస్తూ జాతీయ స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థుల శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పాటలు, డాన్స్, సాంస్కృతి కార్యక్రమాల్లోనూ పాలుపంచుకోవాలని, అన్ని రంగాల్లో ముందుంటునే భవిష్యత్‌లో నాయకులుగా ఎదుగుతారన్నారు. గేమ్స్ స్పోర్ట్స్‌లో ప్రతిభ చూపితే విద్య, ఉద్యోగ రంగాల్లో 3% రిజర్వేషన్లు లభిస్తాయన్నారు. ఇటీవల డీఎస్సీలో ఎంతోమంది తద్వారా ఉద్యోగాలు వచ్చాయన్నారు. పాఠశాలకు గేట్, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన దాతలకు అభినందనలు తెలిపారు. ఎలిమెంటరీ స్కూల్ నుంచి యూపీ, ఉన్నత పాఠశాల కావడానికి స్థానిక ఉపాధ్యాయులు, నాయకుల కృషి ఉందని అభినందించారు. ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్ర టమాలను ఆయన ప్రారంభించారు. వాటర్ ప్లాంట్, ప్రహరీ గోడ గేటును ప్రారంభించారు. జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బహుముఖ కృషీవలుడు తుమ్మల: వక్తలు

విశాలాంధ్ర-తెనాలి : కవిగా, రచయితగా, వ్యాసకర్తగా, విమర్శకునిగా, జర్నలిస్టుగా, అభ్యుదయ, సాహిత్యోద్యమ నాయకుడిగా, కమ్యూనిస్టు సిద్ధాంత ప్రచారకునిగా, పత్రికా సంపాదకునిగా, అనువాదకుడిగా, బహుముఖ ప్రతిభను ప్రదర్శించిన నిర్విరామ సాహితీ కృషీవలుడు తుమ్మల వెంకట్రామయ్య అని వక్తలు నివాళులర్పించారు. తెనాలి, గాంధీనగర్ ఇస్లఫ్ సమావేశ హాలులో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, అభ్యుదయ కళాసమితి సంయుక్త ఆధ్వర్యంలో తుమ్మల వెంకట్రామయ్య జన్మదినోత్సవ సభ జరిగింది. సభకు ప్రముఖ గాయని సిహెచ్. అనూరాధ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మార్క్సిజాన్ని తన తాత్విక సిద్ధాంతంగా స్వీకరించిన నాటి నుండి చనిపోయేవరకు దాని కోసమే పరితపించిన మహామనీషి తుమ్మల వెంకట్రామయ్య అన్నారు. తెలుగ నాట ఎగరాలి ఎగరాలి మన ఎర్రజెండా అదురు బెదురు లేక అడ్డేదియును లేదని" అంటూ తొలిసారిగా తెలుగు కవిత్వంలో ఎర్రజెండా ఎగరేశారన్నారు. తెలుగు నాట కమ్యూనిస్టు ఉద్యమంలో భాగంగా అభ్యుదయ రచయితల సంఘం పార్టీ పత్రికల ప్రచురణలలోను తుమ్మల జీవితం పెనవేసుకుపోయిందన్నారు. 1946లో పెదపూడిలో జరిగిన అరసం రాజకీయ పాఠశాల ద్వారా రచయితల్లో అభ్యుదయ అవగాహనకు కృషి చేశారన్నారు. రచయితగానే గాక గురజాడ వారి కన్యాశుల్కం నాటకం ప్రదర్శించారన్నారు. ముత్తి చెండేవరకు అభ్యుదయ మాసపత్రికలైన విశాలాంధ్ర, నవశక్తి, కొత్తబాట, ప్రజాశక్తి పత్రికల్లో బాధ్యతలు నిర్వహించిన రచయిత తుమ్మల అని వారికి శ్రద్ధాంజలి ఘటించారు. యాంకర్ ఇస్లఫ్ కార్యదర్శి శ్రీదేవి ఆయన జీవిత విశేషాలను వివరించారు. బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో రోషనారీ గీతం రాశారని, అది బహుళ ప్రచారం పొందిందన్నారు. స్వాతంత్రోద్యమంలో కూడా తెనాలి ప్రాంతంలో ప్రముఖ పాత్ర వహించారని, వారి ఆశయాలను, ఆదర్శాలను నేటి తరం స్వీకరించాలన్నారు. సభలో గాయని చిరంజీవి మౌనిక, విజయలక్ష్మి, విజయదుర్గ, బొల్లిముంత కృష్ణ పాల్గొన్నారు. సభారంభంలో ఆయన చిత్రపట ానికి పూలమాల లతో స్మృత్యాంజలి ఘటించారు.

మహాకవి వాల్మీకి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: 'రామాయణ' మహాకావ్యం ద్వారా మానవ సంబంధాలు, నైతిక విలువలు, కుటుంబ బాంధవ్యాలు, ఆదర్శ ప్రజాపాలన తదితర అంశాలను సమాజానికి అందించిన

మహాకవి మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణ ఇతిహాసంలో మహర్షి వాల్మీకి తెలియజేసిన విలువలు, సూత్రాలు వ్యక్తిగత జీవితంలోనూ, ప్రజా జీవితంలో ప్రతి ఒక్కరు అనుసరణీయమని అన్నారు. వీటిని దృఢమైన సంకల్పంతో ఆచారించటం ద్వారానే మహర్షి వాల్మీకికి నిజమైన నివాళి అని ఆకాంక్షించారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ వై లక్ష్మీ శైలజ గౌడ్, గుంటూరు పార్లమెంట్ విశ్వబ్రాహ్మణ సాధికారిక కమిటీ అధ్యక్షులు జంపని నాగేశ్వరరావు, టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వేములకొండ శ్రీనివాసులు, ఏఎన్‌యు రిటైర్డ్ లైబ్రేరియన్ నాగమణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి మయూరి, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాచకొండ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూను సందర్శించిన జర్మనీ ప్రతినిధుల బృందం

విశాలాంధ్ర-తాడేపల్లి: కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీని జర్మనీకి చెందిన చెన్నైలోని జర్మన్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్, హైదరాబాద్‌లోని జర్మనీ కాన్సుల్ అమిత దేశాయ్‌లు మంగళవారం సందర్శించారు. ఈ

సందర్భంగా వారు కేఎల్ విశ్వ విద్యాలయంలోని వివిధ రకాల ఆచార్యులను, పరిశోధకులను కలిసి విద్యా, పరిశోధన సహకారాల అవకాశాలను గురించి విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. అనంతరం వారు వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, అంతర్జాతీయ సంబంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, అంతర్జాతీయ సంబంధాల డైరెక్టర్ విజయ్ మారుతి, విదేశీ భాషల విభాగాధిపతి జమీందార్‌లను కలిశారు. చర్చల తర్వాత కాన్సుల్ జనరల్ క్యాంపస్‌లో సౌకర్యాలను చూసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయంలోని వందలాది మంది విద్యార్థులకు జర్మన్ భాషలో శిక్షణ ఇస్తున్నట్లు చూసి ఆశ్చర్యపోయారు. ఈ బృందం జర్మన్ భాషలో చదువుతున్న విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించింది.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటీ, సాకేతపురం స్ట్రీట్, కొరిటెపాడు, డోరు నెం.8-310రు కావురస్తులు వగదాల మోహనరావు గారి కుమార్తె వగదాల నాగమణి (భర్త: మల్లెల కోటేశ్వరరావు) గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా—

నా క్లయింటు పేరిట పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు సబ్‌డి, పెదపాడు మండలం, పెదపాడు గ్రామ పంచాయితీ, పెదపాడు పార్టు-1 గ్రామం తాలూకు ఆర్ఎస్ నెం.144/1ఎ, 92/1 నందు య.0-55 సెంట్లు మరియు ఆర్ఎస్ నెం.92/1 నందు య.0-12 సెంట్లు వెరశి య.0-67 సెంట్లు భూమి కలదు. సదరాస్తి నా క్లయింటు పేరికకు ది.03-08-2015న మల్లెల కోటేశ్వరరావు గారి నుండి విక్రయ దస్తావేజు నెం.7756/2015 రుగా ఏలూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిస్టరు కాబడినది. సదరు ఒరిజినల్ దస్తావేజు నెం.7756/2015 మరియు లింకు దస్తావేజులు అయిన ద.నెం.1190/2011, ద.నెం.7682/2000 మరియు ద.నెం.4787/1988లను ది.01-10-2025న బృందావన గార్డెన్స్ నుండి ఇన్నర్ రింగురోడ్డులోని ఇవాకా అపార్ట్‌మెంట్‌కు ఇల్లుమారుతున్న సమయంలో నా క్లయింటు పోగొట్టుకున్నారు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింటుకు అందజేసిన తగిన పారితోషికము పొందగలరు. అలాగే సదరాస్తి విషయమై ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ 15 రోజులలోగా తెలియజేయగలరు. అట్లుకాక సదరు దస్తావేజును దుర్వినియోగపరిచిన యెడల నా క్లయింటు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు: పులివర్తి శ్రీనివాస్, ఎం.ఎ., ఎం.ఎల్., ఎం.ఎల్.ఎం. అడ్వకేట్, చిరునామా: అరండల్‌పేట 6/4వ లైను, గుంటూరు, సెల్: 9885652296

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, కాకుమాను(మం), కాకుమాను గ్రామములో ఉన్న శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానము నందు ఈ దిగువ తెలిపిన పనికి రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు పనికి టెండర్ షెడ్యూల్సును ది.08-10-2025 నుండి ది.22-10-2025 సాయంత్రం గం॥4-00ల వరకు దేవస్థానం కార్యాలయం నందు పొందవచ్చును. టెండరు దరఖాస్తుతోపాటు టెండరు ధరావత్తు పైకము డి.డి. రూపంలో గాని, నగదు రూపంలో గాని చెల్లించి రసీదు పొంది జతపరచవలెను. పూర్తి చేసిన టెండర్లు ది.23-10-2025 మధ్యాహ్నం 12 గంటల వరకు స్వీకరించి అదేరోజు సాయంత్రం గం॥4-00లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు కార్యనిర్వహణాధికారి వారిచే తెరువబడును. పూర్తి వివరముల కొరకు దేవస్థాన కార్యాలయం నందు పని దినములలో సంప్రదించగలరు.

క్ర.సం.	పని పేరు	అంచనా విలువ	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలు ధర	పని పూర్తిచేయు కాలము
1)	గ్రానైట్ రాయితో ధ్వజస్తంభ పీఠం పున: నిర్మించుట	రూ.3,00,000/-	రూ.2500/-	రూ.200/-	2 నెలలు

ప్రదేశము: కాకుమాను ఇట్లు
తేది: 07.10.2025 కార్యనిర్వహణాధికారి

పురపరిపాలన శాఖ

వినుకొండ పురపాలక సంఘం

'ఇ-ప్రొక్యూర్‌మెంట్' టెండరు నోటీసు

నిట్ నెం: 822/2024/ఇ1 తేది : 06-10-2025

(1) పనిపేరు : వినుకొండ పురపాలక సంఘంనకు సంబంధించి 1 నెం. పనికి సంబంధించి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు పిలువబడుచున్నవి. 1 నెం. పనికి సంబంధించి టెండరు స్వీకరణకు చివరి తేదీ/సమయం 21-10-2025, సాయంత్రం 4.00గం॥ల వరకు. 3) సంబంధిత మున్సిపల్ కమిషనర్ పేరు: శ్రీ యమ్. సుభాష్ చంద్రబోస్, కమీషనరు, వినుకొండ పురపాలక సంఘము, ఫోన్ నెం. 08646-273656, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీరు, వారి సెల్ నెం. 7093403723. తదుపరి వివరములను http://tender.apeprocurment.gov.in పద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

కమిషనర్,
వినుకొండ పురపాలక సంఘం

సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : సకాలంలో కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని రేషన్ డీలర్స్‌ను తహశీల్దార్ కరుణ కుమార్ ఆదేశించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం డీలర్స్, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రేషన్ షాపులు సకాలంలో తెరిచి ఉండాలన్నారు. స్మార్ట్ రైస్ కార్డులు ఫేస్ రీడింగ్, ఓటీపీ, తంబ్ ద్వారా కూడా పంపిణీ చేయవచ్చన్నారు. ఈ నెల 10వ తేదీ లోపు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ యోబు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల ప్రార్థన మందిరాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని దైవారాధన చేసే క్రైస్తవుల ప్రార్థన మందిరాలు నిర్మించుకున్న స్థలాలకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని పాస్టర్ పెలో షిప్ అధ్వర్యంలో మంగళవారం అమరావతి తహశీల్దార్ ఎం.దానియేలుకు పాస్టర్ సిస్టర్స్ ఆద్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా క్రైస్తవ ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేసుకున్న స్థలాలకు ఆయా మందిరాల పేర్లపై పొజిషన్ సర్టిఫికెట్స్ అందించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ దానియేలు మాట్లాడుతూ ఈ విషయం పై అధికారుల దృష్టికి తీసుకురానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా ప్రార్థన మందిరాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-దాచేపల్లి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో బుధ వారం స్థానిక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో అండర్ 14, 17కు సంబంధించిన విద్యార్థులు పాల్గొనవచ్చు. యోగ, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయి. ఎంపికైన వారంతా డివిజన్ స్థాయి పోటీలకు వెళ్లనున్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టు, మాచర్ల

I.A. No. 241/2025 in O.S. No. 367 / 2023

బిట్వీన్,
వసంత రామచంద్రరావు ....వాది.
మరియు
గాదె శ్రీనివాసరెడ్డి ....ప్రతివాది.
To,
గాదె శ్రీనివాసరెడ్డి, తండ్రి రామిరెడ్డి, హిందు, 34 సంవత్సరాలు, వ్యవసాయం, పశర్లపాడు గ్రామం, రెంటచింతల మండలం, పల్నాడు జిల్లా.(పూర్వం గుంటూరు జిల్లా).

పైన పేర్కొన్న దావా నందు మీరు ప్రతివాది అయి ఉన్నారు. మీకు గౌరవ శ్రీ కోర్టు వారి నందు ది.24-10-2025న వాయిదా కలదు. సదరు తేది ది.24-10-2025న మీరు ఉ॥గం॥10:30ని॥లకు, స్వయంగాను లేదా అడ్వకేట్ ద్వారా గాని, హాజరై పైన పేర్కొన్న దావా నందు మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయని యెడల, మీ పరోక్ష మందు తీర్మానింపబడునని తెలియజేయటమైనది.
వాయిదా ది.24-10-2025.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి
వాది తరఫున న్యాయవాది, మాచర్ల-522426. సెల్ నెం: 8897035355.

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No. 45 / 2022 in O.S. No. 162 / 2018

బిట్వీన్ :
మక్కెన సత్యనారాయణ ...డి.హెచ్.ఆర్
మరియు
మంతా సుబ్బమ్మ మరియు వగైరాలు ...జె.డి.ఆర్స్
4వ జె.డి.ఆర్: మంతా వంశీ రెడ్డి, S/o. కోటి రెడ్డి, డోర్.నెం.15-1-752, నెహ్రూనగర్, మాచర్ల (పోస్ట్), పల్నాడు జిల్లా.

పై నెంబరు అమలును జె.డి.ఆర్స్ పై అమలు తాలూకు వారెంటు బాకీ రాబట్టుకొను నిమిత్తము దాఖలు చేసి యున్నను. సదరు అమలులో సేల్ నోటీసు నిమిత్తము 4వ జె.డి.ఆర్ నకు నోటీసు జారీచేయు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.15-10-2025వ తేదినకు వాయిదావేసినారు. సదరు వాయిదా రోజు ఉ॥గం.10.30ని॥లకు స్వయంగా గాని లేదా ప్లీడరుగారి ద్వారా గాని కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసి యున్నది. లేనిచో మీ పరోక్ష మందు తీర్మానించబడును.
వాయిదా తేది: 15-10-2025.

ఆచంట శ్రీనివాసరావు, డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేటు, గురజాల(పోస్ట్ & మం), పల్నాడుజిల్లా. సెల్ : 9849031191

ఉద్యోగుల్ని విస్మరిస్తున్న ప్రభుత్వం: చాంద్‌బాష

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగుల గురించి ఏమాత్రం పట్టించు కోవటం లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాష ఆవేదన వ్యక్తంచేశారు. మంగళ వారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఉద్యోగులకు రావాల్సిన 12వ వేతన సవరణ కమిటీని నియమించకపోడం దురదృష్టకరమన్నారు. గత పీఆర్సీ గడువు ముగిసి 26 నెలలు గడిచిన ఇప్పటి వరకు ఐఆర్ ప్రకటించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అసలు సీపీఎస్ గురించి ఇప్పటి వరకు ప్రస్తావించకపోగా పెండింగ్ బకాయిల ఊసే లేదని దుయ్యబట్టారు. ఉద్యోగులు ఏ పాపం చేసుకున్నారో తెలియడం లేదని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర క్యాబినెట్‌లో చర్చించి ఉద్యోగులకు తక్షణమే ఐఆర్ 28 శాతం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

విజయవాడకు తరలిన ఫ్యాప్టో నాయకులు

విశాలాంధ్ర-చిలకలూరి పేట: ఉపాధ్యాయుల సమ స్యల పరిష్కారానికి ఫ్యాప్టో పిలుపు మేరకు చిలకలూరి పేట నియోజవర్గం నుంచి చలో విజయవాడ కార్యక్రమానికి భారీగా ఉపా ధ్యాయ సంఘాల నాయకులు తరలివెళ్లారు. ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేకల కోటేశ్వరరావు, వడ్లన జయప్రకాష్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొంత రవి, షేక్ మస్తాన్ వలి, ఎడ్లపాడు మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.కోటేశ్వరరావు, సతీష్ కుమార్, నాదెండ్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మఖ్బుల్, దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వరరావు తదితరులు ధర్నా శిబిరంలో పాల్గొన్నారు.

గుండెపోటుతో టెక్నికల్ అసిస్టెంట్ మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : గుండెపోటుతో ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ మృతి చెందిన ఘటన పెద కూరపాడు మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా పెదకూరపాడు మండల పరిషత్ కార్యా లయం ఉపాధి హామీ పథకం విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఖాదర్ భాష(47) గుండెపోటు సంభవించటంతో మార్గమధ్యలో మృతిచెందారు. గుంటూరు నుంచి మంగళవారం రోజుమాదిరి విధులకు హాజరైన ఖాదర్ బాష పెద కూరపాడు బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో ఆయనకు ఒక్క సారిగా ఒళ్లంతా చెమటలు పట్టి తీవ్ర గుండెనొప్పి రావటంతో స్థానిక యువత, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ స్టాఫ్ పెదకూరపాడు సీహెచ్‌సీకి తరలించారు. వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు మార్గమధ్యలోనే మృతిచెందినట్లు నిర్ధా రించారు. ఖాదర్ భాషా ది స్వగ్రామం పేరేచర్ల. పిల్లల చదువుకు కోసం గుం టూరులో ఉంటూ విధులకు హాజరవుతున్నారు. మృతిడికి భార్య ఆశాయా బేగం, అభినా పర్వీన్, రుభినా పర్వీన్ ఇద్దరు కుమార్తెలు. మృతదేహాన్ని ఎంపీడీఓ సాయిలీల, ఏపీడీ నారాయణ, ఏపీఓ కోటమ్మ, ఏఓ సోమయాజులు, క్షేత్రసహాయకులు సందర్శించి నివాళులర్పించారు.

కోతకు గురైన పాటిబండ్ల బ్రిడ్జి

విశాలాంధ్ర-పెదకూరపాడు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వెళ్లే పాటిబండ్ల రోడ్డు భారీ వర్షాల కారణంగా కోతకు గురై బ్రిడ్జి కూలిపోయింది. ఎగువ ప్రాం తాల నుంచి కాలువలలోకి నీరు ఉధృ తంగా చేరడంతో రోడ్డు నాని ఈ ఘటన జరిగింది. రాత్రి కురిసిన అధిక వర్షానికి ఎస్సీ కాలనీలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పొలాల్లో నీరు చేరి పట్ట నష్టం వాటిల్లింది. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామస్థులు, వాహనదారులు, కాలనీవాసులు అధికారులను కోరారు.

రైతులకు పత్తి పంటపై అవగాహన

విశాలాంధ్ర-దాచేపల్లి : వ్యవసాయ శాఖ, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నడికూడి సచి వాలయంలో పత్తి పంటపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లాం ఫాం ప్రధాన శాస్త్రవేత్త రాజామణి, సీనియరు శాస్త్రవేత్తలు చాముండేశ్వరీ, శ్రీకాంత్, శాస్త్రవేత్తలు రాణి, నాగజ్యోతి, రాజేష్, పిడుగురాళ్ళ ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు, దాచేపల్లి ఏఓ కంచర్ల వెంకటేష్ తదితరులు మాట్లాడారు.

చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి దుర్మార్గం

విశాలాంధ్ర-మంగళగిరి : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన మతోన్మాదుల దాడిని వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ నాయకులు, దళిత, మైనార్టీ, క్రైస్తవ, సంఘాలు, న్యాయవాదులు, తీవ్రంగా ఖండించారు. మంగళ వారం మంగళగిరి అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వ హించిన నిరసన కార్యక్రమంలో పలువురు నాయ కులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడా రనే పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై చెప్పు విసరడానికి ప్రయత్నించిన న్యాయవాది కిషోర్‌పై తక్షణమే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవలి కాలంలో మతో న్మాద శక్తులు ఆగ్రహావేశాలతో రాజ్యాంగ వ్యవస్థపైనే దాడికి దిగుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని పేర్కొన్నారు. దళితులు, మైనార్టీలను లక్ష్యంగా చేసుకున్న మతోన్మాదులు ఇప్పుడు నేరుగా సుప్రీంకోర్టునే ప్రశ్నిస్తున్నారని, ఇది దేశ ప్రజలందరికీ హెచ్చరిక అని నాయకులు అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, బాపనపల్లి వెంకటేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు, గండికోట దుర్గారావు, సీపీఎం పట్టణ కార్యదర్శి వీవీ జవహర్‌లాల్, జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, టి.శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి కె.రామారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కె.జీవన్ సాగర్, కె.రాధిక, టి.తిమోతి, బి.రవి ప్రకాష్, ఎండీ యూసుఫ్, మేకల మోహన్‌రావు, న్యాయవాదులు జి.జాన్ బాబు, ఎస్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు చేపట్టాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని హనుమయ్య విగ్రహం నుండి బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం వరకు బుధవారం నుండి ఇరువైపులా డ్రైన్లపై ర్యాంప్‌లు, ఆక్రమణలను తొలగించి, పూడికతీత పనులు చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షం నీరు రోడ్ల మీద నుండి నేరుగా డ్రైన్ లోకే వెళ్లాలని, అందుకు తొలుత డ్రైన్లను ఓపెన్ చేసి, నూరు శాతం పూడిక తీయాలన్నారు. జిన్నా టవర్ నుండి చేపట్టిన డ్రైన్లపై స్లాబ్లు, ఆక్రమణల తొలగింపు, పూడికతీత పనులను మరోవైపు కూడా వేగంగా చేస్తూ వై జంక్షన్ వరకు చేపట్టాలని డిసిపిని ఆదేశించారు. కొన్ని డివిజన్లలో మస్టర్ అనంతరం విధుల్లో కార్మికులు ఉండడం లేదని, మధ్యాహ్నం పని చేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, తమ క్షేత్ర స్థాయి పర్యటనలో గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు, సోషల్ మీడియాపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో గుంటూరు మారుతి నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా, ఆరోగ్యకార్యకర్తలకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై మంగళవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా ఈగల్ టీం పోలీస్ పోతురాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయన్నారు. గంజాయి, ఇతర నిషేధిత మాదక ద్రవ్యాలు అమ్మినా... కొన్నా... చట్టప్రకారం నేరమేనని, ఈ విషయాలను 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. నవజీవన్ జోనల్ కోఆర్డినేటర్లు జాకబ్ రాజు, కవిత మాట్లాడుతూ ఎవరైనా మాదక ద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తిస్తే నూజివీడు మండలం పొలసానపల్లిలో ఏర్పాటు చేసిన 'బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని' ఉచితంగా సంప్రదించవచ్చని చెప్పారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.కీర్తి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మెదడుపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ బి.రమేష్, గుంటూరు జిల్లా ఈగల్ టీం పోలీస్ పి.కృష్ణా, పి.రోశయ్య, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తిరోగమన భావాలను తిప్పి కొట్టండి

విశాలాంధ్ర-తాడేపల్లి : సమాజంలో వేళ్లనుకొని ఉన్న తిరోగమన భావా లను మహిళలు తిప్పి కొట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర ఉపా ధ్యక్షులు దొంతిరెడ్డి శ్రీనివాస్ కుమారి పిలుపునిచ్చారు. మంగళవారం తాడే పల్లి సుందరయ్య నగర్‌లోని లీలా సుందరయ్య కళావేదిక(బూరుగ సరస్వతి ప్రాంగణం)పై ఐద్వా తాడేపల్లి పట్టణ 6 వ మహాసభ కార్యదర్శి ఎస్.గిరిజ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఐద్వా పతాకాన్ని బాల బొమ్మలలక్ష్మి ఆవిష్కరించారు. మహిళా ఉద్యమ మణిపూస మానికొండ సూర్యవతి చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మతోన్మాదం మహిళలకు పెను ప్రమాదం అని విధానాల వలన మహిళలు అతి తక్కువ వేతనాలకే పని చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం, మత్తు పదార్థాల విక్ర యాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వీటివల్ల దేశానికి ఉపయో గపడాల్సిన యువశక్తి నిర్వీర్యమైపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ సమస్యనయినా మహిళలు ఐక్యంగా పరిష్కరించుకోగలమని సోదాహరణంగా వివరించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై జరిగిన దాడిని మహాసభ తీవ్రంగా ఖండించింది. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.గిరిజ, దొంతిరెడ్డి విజయ లక్ష్మిలతో కూడిన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలోని వేములపల్లి (శ్రీకృష్ణ భవన్(సీపీఐ) కార్యాలయంలో మంగళవారం ఏఐఎస్ఎఫ్ నూతన శాఖ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలం నాసరయ్య అధ్యక్షత వహించగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు, సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని చైతన్య కార్యక్రమాలు, పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. హాస్టల్ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేంతవరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. జనసేవా దళ్ ఇన్స్‌ట్రక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు, విద్యార్థి-యువజన వ్యతిరేక నిర్ణయాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు ముమ్మరమవుతాయని, ఆ సందర్భంలో విద్యార్థులు పోరాటాలకు సిద్ధంగా ఉండేలా శిక్షణ ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం నూతన ఏఐఎస్ఎఫ్ కమిటీని ప్రకటించారు. ప్రకటించిన కమిటీ వివరాలు మంగళగిరి ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా రాజేష్, ఉపాధ్యక్షులుగా శ్రవణ్ కుమార్ నాయక్, రాజ్ కుమార్, కార్యదర్శిగా శ్రీరామ్, సహాయ కార్యదర్శిగా తరుణ్, కోశాధికారిగా సతీష్ ఎన్నుకోబడ్డారు. కమిటీ సభ్యులుగా నితీష్, గౌతమ్, వంశి, ఫైజ్ బాబులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

రాష్ట్రంలో ప్రజారంజక పాలన: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతోందని, సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్నాయని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు నగరంలోని 9వ డివిజన్ సుద్దపల్లి డొంక యాదవ బజారు 2/7, గణేష్ నగర్ 2వ లైనులో రూ.84 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వంలో నగరాన్ని నరకంగా మార్చారని మండిప డ్డారు. యూజీడీ పనులు ఎక్కడికక్కడ వదిలేయ డంతో పాదచారులు సైతం బయటికి రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఏ వీధికె ళ్లినా గుంతలమయమేనని విమర్శించారు. అలాంటి పరిస్థితి నుంచి గుంటూరు నగరాన్ని అద్దంలా తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద నీరు బయటికి పోయేందుకు సమగ్ర ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టామని తెలి పారు. సుమారు 40 ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న మొండి గేటు వద్ద సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. వెంట్ వే నిర్మాణ పనులు వేసవిలో ప్రారంభిస్తామని, ముగుగు సమస్య శాశ్వత పరిష్కారమవుతుందని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ యల్లావుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాసరావు, ఐలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులే కల్తీ మద్యం సూత్ర దారులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామిలు అమలు చేసి ప్రజలకు విద్య,ఉద్యోగ,వైద్య సేవలపై దృష్టి పెడతారని అనుకున్నామని కాని దానికి భిన్నంగా కల్తీ మద్యం చేయిస్తూ చంద్రబాబు తన పార్టీ నాయకులు,ఇతర బడా పారిశ్రామిక వేత్తలకు అండగా ఉంటూ దోచిపెడుతున్నారని జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం గాంధీనగర్‌లోని వారి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి దోచుపెట్టడమే ధ్యేయంగా పని చేస్తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. పి-4 పేరు అంటే అర్థం అప్పుడు తమకు తెలియలేదన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం టిడిపి పార్టీ నాయకులే దగ్గర ఉండి చేయిస్తూ కోట్లాది రూపాయిలు సంపాదిస్తూ పి-4 పేరుతో కొన్ని కుటుంబాలను బాగు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అనేక ఉద్యోగులు కల్పించామని గొప్పలు చేపుతున్నారని ఎద్దేవ చేశారు. 3,70,000 ఉద్యోగాలు ఇచ్చామని అంటున్నాడు. అవి 15000 ఉద్యోగాలు డీఎస్సీలో ఇచ్చారు ఇంకో 25000 ఉద్యోగాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నోటిఫికేషన్ ఇస్తే వాటిని వీళ్ళ ఖాతాలో వేసుకున్నారన్నారు. 3,50,000 ఉద్యోగాలు కుటీర పరిశ్రమలో ఏం.ఎం.ఎస్ ఎం ఈ లలో ఇచ్చామన్నారు వర్క్ ఫ్రం హోంకి సంబంధించినవి కొన్ని ఉద్యోగాలు చిన్న కుటీర పరిశ్రమలకు లో కొన్ని ఉద్యోగాలు ఇచ్చామన్నారు నాలాంటి వాళ్లకు ఎప్పుడు ఇచ్చారో ఆ ఉద్యోగాలు తెలియలేదన్నారు. లిక్కర్ స్కాం బయటపడిన తరువాత నాలాంటి వాళ్ళకి తెలిసింది ఏంటం టే చంద్రబాబు కుటీర పరిశ్రమల్లో ఇచ్చిన ఉద్యోగాలు ఏంటయ్యా అంటే ఎక్కడెక్కడ ప్రతి మండలాల్లో మద్యాన్ని కుటీర పరిశ్రమ లాగా మార్చి మద్యం తయారు చేసి ప్రతి ఎమ్మెల్యేకి డబ్బులు సంపాదించే విధంగా ఈ కల్తీ మద్యం దుకాణాలను చిన్నచిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటు చేశారు అనుకుంటా అన్నారు. బహుశా పి-4 అంటే ఇదేనేమో జగన్మోహన్‌రెడ్డి విమర్శిస్తూ ఉంటే నిన్నటి వరకు నేను ఏమో వీళ్ళ దగ్గర డబ్బు ద్వారాలు ఉన్నా యి అనుకునే వాడిని నిన్నటితో నాలాంటి వాళ్ళకి ఒక క్లారిటీ వచ్చింది అని ఎద్దేవా చేశారు. తమ పార్టీ అధ్వర్యంలో మెడికల్ కలెజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా రాష్ట్ర స్థాయిలో మేధోమధన సదస్సు ఈనెల 11న హోటల్ ఐలాపురంలో నిర్వహిస్తున్నామని ప్రజలు ఎద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేసి ప్రభుత్వానికి గుణపాఠం చేప్పాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్‌కు డాక్టర్ కేకేఆర్ గౌతమ్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల నూజివీడులో జరిగిన ఉమ్మడి కృష్ణాజిల్లా ఎస్‌జిఎఫ్ అధ్వర్యంలో అండర్ 14 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ సెలక్షన్‌లో కెకెఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థిని ఎజి నవికరక్ష అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపల్ పి.లక్ష్మీప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అద్భుతమైన ఆట తీరును కనబరిచిన నవికరక్షను, కోచ్ మడక సత్యఅన్వేష్‌ను పాఠశాల ఆవరణలో పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, జ్యోతి, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర, విస్సన్నపేట : జీఎస్టీ అమలు తీరు, ఇటీవల ప్రభుత్వం కొన్ని వస్తువులపై సడలింపు ఇచ్చిన విధానంపై మంగళవారం అధికారులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగా పలు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, జీఎస్టీ అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. ప్రతిభ చూపిన విద్యార్థులందరికీ మండలస్థాయిలో ఇవే పోటీలు నిర్వహించి, మండలస్థాయి విజేతలకు ప్రభుత్వం ద్వారా ధృవీకరణ పత్రాలు అందజేస్తామని ఎంఈఓ సిహెచ్.చిన్నరాట్నాలు తెలిపారు. ఎమ్మార్వో శంకర్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ బహూకరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న షేక్ రఫీఖోరి పేద విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందించి సేవాగుణాన్ని చాటుకున్నారు. మోపిదేవి మండలం ఉత బిరదిరువోలులంక గ్రామానికి చెందిన దీప్మ సాయికుమల్లి ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పేదరికం వల్ల ల్యాప్‌టాప్ కొనలేని పరిస్థితిలో ఉండటంతో విషయం తెలుసుకున్న రఫీ మాస్టారు విద్యార్థినికి ల్యాప్‌టాప్ బహూకరించారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశ్యంతో ఈ సహాయం అందించినట్లు మాస్టారు తెలిపారు.

నిస్సాన్ తాజా సి ఎస్యూవీ నిస్సాన్ టెక్టన్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ:-నిస్సాన్ మోటార్ ఇండియా గ్లోబల్ ఎస్‌యూవీ లైనప్‌కు సరికొత్త ఎడిషన్ కోసం డిజైన్ యొక్క ప్రివ్యూ సరికొత్త నిస్సాన్ టెక్టన్ ను ఆవిష్కరించినట్టు నిస్సాన్ మోటార్ మేనేజింగ్ డైరెక్టర్ సౌరబ్ వాట్సా తెలిపారు. నిస్సాన్ ఆశయాన్ని ప్రతిబింబించే పేరుగా టెక్టన్ ఉంటుందన్నారు. ఇది నిస్సాన్ యొక్క ఖచ్చితమైన ఇంజనీరింగ్ మరియు జీవితాలను సుసంపన్నం చేసే ఆవిష్కరణల నీతితో సమం చేస్తుందని, ఈ పేరు శక్తివంతమైన, ప్రీమియం సి ఎస్‌యువిని సూచిస్తుందన్నారు. ఇది ఇంజనీరింగ్ ఎక్సలెన్స్, పనితీరు మరియు విలక్షణమైన డిజైన్ గుర్తింపును కలిగి ఉంటుందన్నారు. టెక్టన్ వారి కెరీర్లు, అభిరుచులు లేదా జీవనశైలి ద్వారా "వారి ప్రపంచాన్ని రూపొందిస్తున్న" వారికి ఎంపిక అవుతుందన్నారు. 2026 లో దాని పూర్తి ఆవిష్కరణ మరియు అమ్మకాల ప్రారంభానికి ముందు, టెక్టన్ సి ఎస్యువి విభాగంగా రూపొందించబడిందన్నారు. ఇది నిస్సాన్ యొక్క 'వన్ కార్, వన్ వరల్డ్' స్ట్రాటజీ కింద రెండవ ఉత్పత్తి అవుతుందని, ఇది చెన్నై ప్లాంట్‌లో రెనాల్ట్‌తో కలిసి భారతదేశంలో అమ్మకానికి మరియు ప్రపంచ మార్కెట్లను ఎన్నుకోవటానికి భవిష్యత్తు ఎగుమతి గా నిలుస్తుందన్నారు.

డిజైన్ మరియు ప్రేరణ

నిస్సాన్ యొక్క సరికొత్త ఎస్‌యూవీ, టెక్టన్, సంస్థ యొక్క ఎక్కువ కాలం నడుస్తున్న మరియు అత్యంత ప్రసిద్ధ ఎస్‌యూవీ డిజైన్ ప్రేరణను పొందుతుందని చెప్పారు. నిస్సాన్ టెక్టన్ నిస్సాన్ యొక్క పునరుత్థాన కథకు కేంద్రంగా ఉండబోతోంది మరియు దేశంలో మా ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో యొక్క భవిష్యత్తు గురించి ఒక సంగ్రహావలోకనం అందిస్తుందని కమాండింగ్ వైఖరి, బోల్డ్ లుక్స్ మరియు ప్రీమియం ఇంటీరియర్‌లతో, ఇది ఒక సెగ్మెంట్ డిస్ట్రప్టర్‌గా ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము అని అన్నారు.

గవాయ్‌పై దాడి అనాగరిక చర్య : ఏకే భాషా

విశాలాంధ్ర-విజయవాడ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్‌పై జరిగిన దాడి అనాగరిక చర్యను ది బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే భాషా ఖండించారు. ఈ సందర్భంగా బిబిఏ హాలు సోమవారం అత్య వసరం సమావేశం ఏర్పాటు చేసి సభ్యుల అభిప్రాయం మేరకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ దాడి నిరసిస్తూ ఈ నెల 7వ తేదీన కోర్టుల విధులను బహిష్కరించాలని, మౌన ప్రదర్శన చేపట్టి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని భాషా తెలిపారు. ఈ మౌన ప్రదర్శనలో పాల్గొనాలని న్యాయవాదులకు పిలుపునిచ్చారు.

ఎన్ఎస్ఈ, టీఎంసీ భాగస్వామ్యంలో క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణం

విశాలాంధ్ర-విజయవాడ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా టాటా మెమోరియల్ సెంటర్ (టీఎంసీ)తో భాగస్వామ్యం చేసుకొని, నవీ ముంబైలో మల్టీస్పెషాలిటీ బ్లాక్, 60 పడకల బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ (బీఎంటీ) సెంటర్‌తో కూడిన అద్భుతమైన జీ ప్లస్11 అంతస్తుల క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించింది. దేశంలోనే అతిపెద్దదిగా, అలాగే దక్షిణాసియా ప్రాంతంలో అతిపెద్ద సదుపాయంగా నిలిచే ఈ ఆధునిక హాస్పిటల్, సంవత్సరానికి సుమారు 1.3 లక్షల అవుట్‌పేషెంట్ రోగులకు చికిత్స అందించడంతో పాటు, 600కుపైగా ప్రాణాలను రక్షించే బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విధానాలను నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. 2.4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడానికి సుమారు రూ.380 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్ అండ్ టీ) ఈపీసీ మోడ్‌లో నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, ఈ హాస్పిటల్ జూలై 2027 నాటికి కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది.

అల్యూమినియం స్క్రాప్‌ను విద్యుద్విశ్లేషణతో చికిత్స చేయడానికి రుసాల్ అభివృద్ధి

విశాలాంధ్ర-విజయవాడ: ప్రపంచంలోని అతిపెద్ద అల్యూమినియం ఉత్పత్తి దారులలో ఒకటైన రుసాల్, విద్యుద్విశ్లేషణ ద్వారా స్క్రాప్ నుండి అధిక-నాణ్యత అల్యూమినియంను ఉత్పత్తి చేసే సాంకేతికతకు మార్గదర్శకత్వం వహించింది. ఈ సాంకేతికత మలినాలతో కూడిన ఆఫ్-గ్రేడ్ స్క్రాప్‌ను రికార్డు స్థాయిలో తక్కువ కార్బన్ పాదముద్ర కలిగిన లోహంగా రీసైకిల్ చేయడం సాధ్యం చేస్తుంది. అల్యూమినియం స్క్రాప్‌ను తిరిగి ప్రాసెస్ చేయడంలో రుసాల్ ఒక విప్లవాత్మక పురోగతిని సాధించింది: ఆఫ్-గ్రేడ్ స్క్రాప్‌ను విద్యుద్విశ్లేషణ ద్వారా ఎలక్ట్రోకెమికల్ రీప్రాసెసింగ్ కార్యకలాపాలను కంపెనీ పేటెంట్ చేసింది, ఇది గ్రేడ్ ఏ1020 (రష్యన్ వర్గీకరణ ప్రకారం ఏ7, 99.7% కంటే ఎక్కువ స్వచ్ఛతతో) ప్రాథమిక అల్యూమినియంకు సమానమైనది.

ఇగ్నో పరీక్ష ఫీజు గడువు అక్టోబర్ 20 వరకు పొడిగింపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిసెంబర్ 2025 లో నిర్వహించే టర్మ్ ఎండ్ పరీక్షలకు ఆన్ లైన్ ద్వారా చెల్లించే పరీక్ష ఫీజు గడువు తేదీని ఈ నెల 20 వ తేదీ వరకు పొడిగించినట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అలాగే 21వ తేదీ నుంచి 26వ తేది వరకు రూ. 1100 ఆలస్య రుసుముతో ఆన్ లైన్ ద్వారానే చెల్లించాలన్నారు. డిసెంబర్ సెషన్ కు సమర్పించే అసైన్మెంట్ తేదీని కూడా ఈ నెల 31 వరకు పొడిగించి నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారికి కేటాయించిన అధ్యయన కేంద్రాలలో సమర్పించాలని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియచేసారు.

గోద్రెజ్ ఆగ్రోవెట్ 'మై గ్రేసియా, మై ప్రైడ్' ప్రచారం

విశాలాంధ్ర- గుంటూరు: భారతదేశంలోని ప్రముఖ విభిన్న వ్యవసాయ వ్యాపార సమ్మేళనాల్లో ఒకటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ఇటీవల వ్యవసాయ శ్రేయస్సును పెంచడానికి ఆరోగ్యకరమైన నారు మొక్కల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ 'మై గ్రేసియా, మై ప్రైడ్' అనే పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించింది. సరైన సమయంలో గ్రేసియా కీటకనాశినిని చురుకుగా ఉపయోగించడం వల్ల మిరప, క్యాబేజీ, టమాటో, వంకాయ, ఇతర పంటలలో తెగుళ్లను నియంత్రించడంలో దీర్ఘకాల వ్యవధి, సమర్థతను అందిస్తుంది వర్షానికి తట్టుకునే అద్భుతమైన శక్తిని కలిగి ఉంటుంది. ఈ ప్రచారంలో భాగంగా, రైతులను ప్రోత్సహించడానికి, ఉత్పత్తి ప్రామాణికతపై వారికి అవగాహన కల్పించడానికి కంపెనీ 'స్కిన్ అండ్ విన్' పోటీని కూడా ప్రవేశపెట్టిందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె తెలిపారు. గ్రేసియా ప్యాక్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఉత్పత్తి ప్రామాణికతను ధృవీకరించాలని, క్యాష్‌బ్యాక్ గెలుచుకునే అవకాశాన్ని పొందాలని రైతులను ప్రోత్సహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

రోహిత్ శర్మతో రాయల్ స్టాగ్ సెలబ్రేట్ లార్జ్ ఏఐ పవర్డ్ పండగ కాంపైన్

విశాలాంధ్ర- విజయవాడ: యువత తమ విలక్షణమైన స్టైల్, ఉత్సాహాలను నింపుకోవడానికి రాబోయే సంవత్సరాల్లో గుర్తుండిపోయే జ్ఞాపకాలను సృష్టించడానికి, లివ్ ఇట్ లార్జ్ గా ఉండటానికి రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ సెలబ్రేట్ లార్జ్ ఏఐ పవర్డ్ పండగ కాంపైన్ ప్రారంభించింది. ఈ ఏడాది కాంపైన్ సంస్కృతిలో లోతుగా పాతుకున్న టెక్-ఫార్వర్డ్, ఏఐ ఆధారిత అనుభవాన్ని రాయల్ స్టాగ్ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఆవిష్కరిస్తుంది. బ్రాండ్ లివ్ ఇట్ లార్జ్ సిద్ధాంతంతో యువతరం కోరికను సాగునూ అల్లుకుని వినియోగదారులను సంబరంలో ప్రధాన ఆకర్షణగా ఉంచుతుంది. రిజనరేటివ్ ఏఐ ఆధునిక స్వరం సంశ్లేషణలను ఉపయోగిస్తూ, రాయల్ స్టాగ్ కొత్త పండగ శుభాకాంక్షల అనుభవాన్ని అభిమానులు రోహిత్ శర్మతో పాటు వ్యక్తిగత వీడియో శుభాకాంక్షలతో సృష్టించవచ్చు. సహజమైన సంభాషణల రూపంలో రూపొందించబడిన, వినూత్నమైన, వాస్తవమైన శుభాకాంక్షలు పండగ కోరుకును కనక్షన్ క్షణంగా సెలబ్రేట్ లార్జ్ స్ఫూర్తి నిజమైన సూచనగా మారుస్తాయి.

సుప్రీం ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసిరి దాడికి యత్నం దారుణం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై సనాతన ధర్మోన్మాదం తలకెక్కించుకున్న న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన ఘటన అత్యంత దారుణమని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టులో ఒక కేసు సందర్భంగా వాదనలు జరుగుతుండగా మతతత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎటువంటి జంకు, భయం లేకుండా ఛీఫ్ జస్టిస్ పోడియం వైపు దూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలని ఆయన కోరారు. ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని ఛీఫ్ జస్టిస్ గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని మన జుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపచేసిందన్నారు. కోర్టు హాలులో గవాయ్‌పై దాడిని అగ్రకుల సనాతన ఉన్మాద సంస్కృతిలో భాగంగా చూడాలని, విభజన, విషపూరిత రాజకీయాల ప్రభావంతో సాగుతున్న విద్వేష చర్యలను అందరూ కలిసి సమర్థవంతంగా ఎదుర్కోవాలని, జస్టిస్ గవాయ్‌పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయని, రాజ్యాంగ పరిరక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ ఛీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాలని ఆయన కోరారు.

వికసించిన జెస్టిస్ చిత్రకళా విన్యాసం

విశాలాంధ్ర-వినుకొండ: కేంద్ర ప్రభుత్వం నిర్వహణలో భాగంగా స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, ఐటిఐ గవర్నమెంట్ కాలేజ్, విజయవాడ డ్రీమ్ వర్క్ ఆర్ట్ గ్యాలరీ వారి సంయుక్త నిర్వహణలో మంగళవారం జరిగిన వికసిత భారత్ చిత్రకళా క్యాంపులో రాష్ట్ర స్థాయిలో 50 మంది ప్రముఖ చిత్రకారులు పాల్గొని వారి ప్రతిభను చాటుకున్నారు. వినుకొండకు చెందిన ప్రముఖ చిత్రకారులు వజ్రగిరి జెస్టిస్ చిత్రించిన చిత్రం నిర్వాహకులు, చిత్రకారుల ప్రశంసలు అందుకుంది. అందరూ చూస్తుండగానే కేవలం చాక్ పీస్‌తో, పెన్సిల్‌తో, ప్రధాని మోదీ బొమ్మను అద్భుతంగా చిత్రీకరించి 5 గంటల వ్యవధిలో ఏకబిగిన పూర్తి చేసి ఎగ్జిబిషన్‌లో ఉంచారు. ఈ చిత్రం అందరినీ ఎంతగానో ఆకట్టుకుందని నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జెస్టిస్‌కు మెమొంటో, సర్టిఫికెట్‌ను అందించారు. ఆ చిత్రం ప్రధాని మోదీకి పంపనున్నామని తెలిపారు. పట్టణ ప్రముఖులు జెస్టిస్‌ను అభినందించారు. మరెన్నో అవార్డులతో వినుకొండకు ఖ్యాతిని తీసుకుని రావాలని కోరారు.

దాచేపల్లిలో ఉత్తమ స్వచ్ఛత అవార్డుల పంట

విశాలాంధ్ర-దాచేపల్లి : స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా తాజాగా దాచేపల్లి మండలంలో అవార్డుల పంట పండింది. దీనిలో భాగంగానే పెదగార్లపాడు చెట్టినాడ్ సిమెంట్స్ కర్మాగారం జాయింట్ ప్రెసిడెంట్(వర్క్స్) సిహెచ్ సీతారాములు, ప్రాసెస్ డిపార్ట్‌మెంట్ జనరల్ మేనేజరు రమేష్‌లు పల్నాడు జిల్లా కలెక్టరు కృతికా శుక్లా చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. అదేవిధంగా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలో స్వీపరు అక్కినపల్లి నాగేశ్వరరావుకు ఉత్తమ స్వచ్ఛతా వారియరు, మహిళా సమాఖ్య నుంచి రూప్పిలక్ష్మీ ఉత్తమ స్వచ్ఛతా ఎస్ఎల్ఎఫ్‌గా అవార్డులు అందుకున్నారు. కమిషనరు వెంకటేశ్వర్లు, మెప్మా టీఎంసీ సయ్యద్ పెద జానీబాష, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సిహెచ్ విజయలక్ష్మీ, షేక్ జిలానీ పాల్గొన్నారు.

ఉద్యోగాలు, పెట్టుబడులే లక్ష్యంగా లోకేష్ పర్యటన

విశాలాంధ్ర-పెదకూరపాడు : రాష్ట్ర యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ ముంబై పర్యటన జరిగిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ముంబై పర్యటనలో భాగంగా ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేష్ సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి రాష్ట్రంలో కంపెనీల స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. యువతకు ఐటీ, పరిశ్రమ, విద్య రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పించేందుకు లోకేష్ చర్యలు చేపట్టడం హర్షణీయమని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి, యువత సాధికారత, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-దుర్గి : తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి తహశీల్దార్ కరుణ కుమార్, ఎంపీడీఓ సుగుణ, డిప్యూటీ ఎంపీడీఓ రాజు పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ సంస్కృతి సాహిత్యంలో పేరెన్నికగల కవి వాల్మీకి అని, ఆయన రామాయణాన్ని వ్రాశారని తెలిపారు.

డీఎస్సీ నియామకాల్లో సీఎం చంద్రబాబు చాంపియన్: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : నవ్యాంధ్ర, ఉమ్మడి రాష్ట్రం గణాంకాలు తీసుకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ నియా మకాల్లో ఛాంపియన్ అని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కొనియాడారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు దాకా ఇప్పటివరకు 14 డీఎస్సీలు నిర్వహించారని, అందులో అత్య ధిక ఉపాధ్యాయ నియామకాలు జరిపింది సీఎం చంద్రబాబు అని చెప్పారు. 14 సార్లు డీఎస్సీ నిర్వహించి 1,96,619 ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ, ఎన్డీఏ ప్రభుత్వానిదేనని చెప్పారు. డీఎస్సీ-2025లో ఎంపికైన ఉపాధ్యాయులకు వినుకొండ మండలం విఠంరాజుపల్లె సమీపంలోని శ్రీ వివేకానంద బీఈడీ కళాశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం శిక్షణ తరగతులను సందర్శించారు. ఈ నెల 13న కొత్త ఉపాధ్యాయులు తమకు కేటాయించిన పాఠశాలల్లో విధుల్లో చేరనున్నారు. అనంతరం చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ. నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా కూడా జన్మభూమి స్ఫూర్తితో పనిచేయాలని, ఏ ప్రభుత్వం ఇచ్చినా వాగ్దానాలే అని, ఉద్యోగాలు ఇచ్చింది మాత్రం చంద్రబాబు ప్రభుత్వం మాత్రమేనని వెల్లడించారు. రికార్డు సమయంలో పూర్తి చేసిన డీఎస్సీ ప్రక్రియలో ఎన్నో సవాళ్లు ఇబ్బందులు వచ్చినా... చిన్న పొరపాట్లు, అవినీతి తావు లేకుండా ప్రతిభ ఆధారంగా నియామకాలు చేపట్టడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. 2019 ముందు ఏటా డీఎస్సీ అన్న జగన్ అయిదేళ్లలో ఒక్క టీచర్ నియామకం కూడా చేయలేదన్నారు. అందుకే అతడు మోసానికి కేరాఫ్ అని ప్రతిఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇదే సమయంలో సమాజంలో విద్యార్థుల్లో జన్మభూమి స్ఫూర్తి నింపాల్సిన బాధ్యత గురువులపై ఉందని, దేశ భక్తులను తయారుచేయాల్సిన బాధ్యత కూడా వారిదే అన్నారు. 14 రాష్ట్రాల్లో శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యకలాపాలు ఉన్నాయని, కానీ ప్రజలకు సేవ చేయడం కోసం చంద్రబాబును ఆదర్శంగా తీసుకుని జన్మభూమి స్ఫూర్తితో సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. చంద్రబాబు విలువ తెలుసని, ఆంధ్రప్రదేశ్ రైతులను లాభసాటిగా ముందుకు తీసుకెళ్లి దేశానికి వెన్నెముక లాగా నిలబెట్టాలని ఆయన కోరిక అని చెప్పారు. రైతుల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించడం కోసం ఈ ఉపాధ్యాయ నియామకాలు జరిగాయన్నారు. చంద్రబాబు, పవన్, లోకేష్ ఎన్నో తప్పుడు కేసులు, సమస్యలు, జైలు శిక్షలు అనుభవించి ప్రజలు, రాష్ట్రం కోసం నిలబడ్డారన్నారు.

మాలలు ఐక్యంగా పోరాడాలి : డాక్టర్ రత్నాకర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మాలజాతి ఉనికి కోసం మాలలందరూ ఐక్యంగా పోరాడాలని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.రత్నాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అరండల్‌పేటలో ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో ఏనాడు ఎదుర్కోనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ప్రస్తుతం ఎదుర్కొంటుందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉనికిని కోల్పోయే స్థితిలో మాల జాతి ఉందన్నారు. మాలల సమస్యలు పరిష్కరించాల్సిన మాల ప్రజాప్రతినిధులు మిన్నకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాల ప్రజాప్రతినిధులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉంటూ మాల జాతికి మాత్రం అన్యాయం చేస్తున్నారన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో అన్ని రాజకీయ పార్టీలు, దేశంలో బిజెపి, కాంగ్రెస్ కూడా మాలలకు అన్యాయం చేసిందన్నారు. ప్రధాని మోదీ, బిజెపి ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలపై అతిపెద్ద రాజకీయ కుట్రకు తెరలేపిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు దేశంలో మొట్టమొదటిగా కాంగ్రెస్ ప్రభుత్వమే పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో బీజం వేసి మాలలకు ద్రోహం చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ జాబితాలో ఉన్న 1018 ఎస్సీ కులాలకు వర్గీకరణ వల్ల అన్యాయం జరుగుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి లు 59 ఎస్సీ కులాలకు ఉన్న నాలుగు శాతం సీట్లను ఏ సామాజిక న్యాయం ప్రకారం, ఏ ప్రాతిపదికన పంచుతారని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ వలన వందలో కేవలం నలుగురికి మాత్రమే ప్రయోజనం కలుగుతుందన్నారు. మాలల మేనమామగా చెప్పుకునే వైఎస్ జగన్ మాలలను కేవలం ముద్దులతో మాత్రమే సరి పెట్టారని ఆయన విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పై ఇప్పటివరకు జగన్ ఏమాత్రం స్పందించలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం అయిపోయిందని మాలలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని...మాల జాతి ఐక్యంగా కలిస్తే ఏ చట్టమైన వెనక్కి తీసుకోవాల్సిందేనని అన్నారు. మాలల సమస్యల పరిష్కారానికి నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ చేస్తున్న కృషికి మాల ఉద్యోగులందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు కీర్తి నారాయుడు,తుమ్మల ఫ్రాన్సిస్, కొప్పుల ప్రేమ్, మేడికొండ సుబ్బయ్య, బిడుగు కిరణ్ కుమార్, బత్తుల వీరాస్వామి,తోట దుర్గాప్రసాద్,బండ్లమూడి స్టాలిన్ బాబు, చిన్నం డేవిడ్ విలియమ్స్, నాని తదితరులు పాల్గొన్నారు.

టపాసుల దుకాణాలు ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: రానున్న దీపావళి పండుగకు టపాసుల దుకాణాలు ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. దీపావళి టపాసుల దుకాణాలు ఏర్పాటుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుకాణాల ఏర్పాటుకు ముందుగా వివిధ బహిరంగ ప్రదేశాలను రెవెన్యూ, పోలీస్, విపత్తులు-అగ్నిమాపక శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఏ దుకాణం నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ తదితర శాఖలు పూర్తి అప్రమత్తంగా ఉండి, అన్ని ఏర్పాట్లు ముందుగా చేయాలని ఆదేశించారు. దుకాణాలు ఏర్పాటుకు నిర్దేశిత తేదీలలోగా దరఖాస్తు వ్యాపారులు విధిగా దరఖాస్తు చేయాలని అన్నారు. దుకాణదారులు విధిగా నిబంధనలు పాటించాలని కోరారు. గుంటూరు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ విజయ లక్ష్మి తమ రెవిన్యూ డివిజన్ లలో చేపట్టిన అంశాలను వివరించారు. జిల్లా విపత్తులు-అగ్నిమాపక శాఖ అధికారి ఎం.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ దుకాణాల ఏర్పాటు నివాస ప్రాంతాలకు, వాణిజ్య సంస్థలు, రహదారులు, జనసమ్మర్ధ ప్రదేశాలకు కనీసం 50 మీటర్లు దూరం ఉండాలని, దుకాణాలు ఏర్పాటు చేస్తున్న ప్రదేశంలో ప్రతి దుకాణం మధ్య కనీసం మూడు మీటర్లు మేర దూరం ఉండాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయ లక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి నాగ సాయి కుమార్, అదనపు పోలీసు సూపరింటెండెంట్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీజేఐపై బూటు విసరటం అత్యంత దుర్మార్గం : కైలా జయసుధ



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై లాయరు, సనాతన వాది రాకేష్ కిషోర్ చెప్పు విసిరి దాడి చేసే యత్నాన్ని క్షమించరాని నేరం అత్యంత దుర్మార్గం అని వీసీకే పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కైలా జయసుధ అన్నారు. గవాయ్ మీద జరిగిన దాడిని ఖండిస్తూ కైలా జయసుధ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయసుధ, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే చెప్పు విసరటాన్ని రాజ్యాంగానికి దేశ ప్రజలకు అవమానంగా భావించాలని అన్నారు. బూటు విసిరి అవమానం చేయటాన్ని దాడి చేసే యత్నాలు మరల పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కటినమైన చర్యలు తీసుకోవాలని, కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనకి వెనుకుండి నడిపిస్తున్నటువంటి ఉన్మాదులను గుర్తించి తగిన చర్యలు తీసుకొని న్యాయ వ్యవస్థ కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని అమలుపరచాలని ఇలాంటి సంఘటనలతో ప్రజలలో ఒక చులకన భావన సంతరించుకుంటుందని ఇలాంటి పరిణామాలు సరైనవి కావన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు ప్రసాదరావు(ఆర్పీఐ), కృష్ణ(కెవిపిఎస్), వాసు (బీఎస్పీ), వివిధ ప్రజా సంఘాల నాయకులు వేంపాటి విజయలక్ష్మి, తాటికొండ నరసింహారావు, డెన్నిస్ రాయ్, విప్పర్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.